Reg. No. 1118.
315422
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, FRIDAY, 17-7-42 * No. 106

యుద్ధానంతర పునర్నిర్మాణముకన్న ప్రస్తుతం ఉపద్రవాన్ని ఎదుర్కొను ఏర్పాటులే ముఖ్యమైనవి: పత్రికా ప్రతినిధుల సభలో నెహ్రూ ప్రసంగం.

తాత్కాలిక ప్రభుత్వ మేర్పరచు పద్ధతి

జపానుపట్ల అనుకూలభావం

అంతమొందింపవలసిన ఆవశ్యకత

అమెరికా పూచీని కాంగ్రెసు అంగీకరించునా?

ఢిల్లీ, జూలై 16:—

నేటిదినము ఢిల్లీలో పత్రికాప్రతినిధుల సమావేశంలో కాంగ్రెసు కార్యసంఘమువారి తీర్మానము గురించి అడుగబడిన ప్రశ్నలకు పండిత నెహ్రూ గారు ఈ క్రిందివిధముగ ప్రత్యుత్తర మొసగిరి:—



ఇండియాకు కలిగిన ప్రమాదస్థితికి

ప్ర:-బ్రిటిషువారి అధికారము ఇండియాలో తటాలున తొలగినచో ప్రమాదము కలుగదా?

జె-ప్రమాదము కలుగవచ్చును. వారు సద్భావముతో తమ అధికారమును వదలుకొనియడల ఆప్రమాదము మరింతఅధికమవుతుంది. కాని యిపుడు ఇండియాకు కలిగిన ప్రమాదస్థితికి మించినది మరేదీవుండదు. ఇండియాకు స్వాతంత్ర్యం లభిస్తేగాని శత్రువులతో పోరాడుట కత్యధికమైన ఉత్సాహము ప్రజలకు కలుగదు.

బర్మాగతి ఇండియాకు పట్టగూడదు

ప్ర—ప్రస్తుతస్థితిలో యేమి చేయవలెను?

జె—దీనినిగురించే నేను ఆలోచిస్తున్నాను. ప్రస్తుతస్థితిని యెదుర్కొనుటకు తగినస్థితిలో దేశీయులు లేరు దాని నెదుర్కొనుటకు తగిన సామర్థ్యము ఇండియా దొరతనమునకు కలదని నేననుకోను. బర్మాకు పట్టినగతి ఇండియాకు పట్టగూడదు. ఇండియా బర్మాకంటె విలక్షణముగా వుండవలెను. అందుకు తగిన యేర్పాట్లను చేయుట ముఖ్యకర్తవ్యమైయున్నది.

జపానుపట్ల అనుకూలభావము

ఇండియాలోని ప్రజలలో జపానువారిపట్ల అనుకూలభావము క్రమక్రమంగా అధికమవుతూవున్నట్లు నిర్ధారణయైనది. దీని నడచివేయుటకు 3, 4 నెలలనుంచి మేము గట్టి ప్రయత్నమును చేస్తున్నాము. ప్రజలకు బ్రిటిషువారిపట్ల ప్రతికూలభావము చాలా అధికమయినది. అది జపానువారిపట్ల అనుకూలభావముగా కూడా పరిణమిస్తూవున్నది. జోకియులు కేవలము ఉదాసీనులుగా యెంతమాత్రము వుండగూడదు.

సత్యాగ్రహమువల్ల కలిగేచిక్కులు

సత్యాగ్రహమువల్ల యుద్ధకార్యాలకు నిరోధము కలగడాని కవకాశమున్నది. ఇది ప్రమాదకరమే. ఆలాగు జరుగకుండా చేయుటకు మేము శక్తివంచన లేకుండా పనిచేస్తాము. స్థితిగతులు యిప్పుడున్న రీతిగానే యిటుపైనికూడా వుండుటకు మేమంగీకరించిన యడల యింకా చాలా అధికమైన ప్రమాదమే కలుగుతుంది.

అమెరికా పూచి

అమెరికా విలేఖరి:-యుద్ధము ముగిసిన తరువాత ఇండియాకు స్వాతంత్ర్యమును లభింపజేయుటకు అమెరికాసంయుక్తరాష్ట్రములు మొదలైన మిత్రమండలి దేశాల దొరతనములవారు పూచీపడినయడల కాంగ్రెసువారికి సంతృప్తి కలుగుతుందా?

జె-యుద్ధము ముగిసిన తరువాత జరగబోయేది దానిని గురించి మే మిప్పుడాలోచించుటలేదు. ప్రస్తుతస్థితిని గురించే ఆలోచిస్తున్నాము. బ్రిటనుదొరతనమువారు మొదలయినవారందరూగూడా యిప్పటివలెనే యిటుపైనికూడా పని చేస్తూవుండేయడల చాలా సంతాపకరములున్నూ, హానికరములున్నూ అయిన ఫలితాలు కలుగుతాయని మేము భయపడుతున్నాము.

నేడే అమలులోకి రావలెను

ఏదో వకకార్యము జెంటనే సిద్ధించుటకు ప్రపంచపరిస్థితిని కాంగ్రెసువారుపయోగించుకుంటున్నారన్న అభిప్రాయము మీకు కలదని మీ ప్రశ్నవల్ల తెలుస్తున్నది. యుద్ధము ముగిసిన తరువాత అమెరికావా రేమిచేస్తారు? అనే విషయము నాకిప్పుడనావశ్యకము. ఆసియాఖండములోను ఆఫ్రికాఖండములోను వున్న దేశములను గురించి తమ పద్ధతులను మిత్రమండలి దేశాలవారు జెంటనే స్పష్టముగా ప్రకటించినయడల చాలా గొప్పమార్పు తప్పకుండా కలుగుతుంది గాని వారి ప్రకటన యుద్ధము ముగిసిన తరువాత జరగబోయేదానిని గురించినదిగా మాత్రమె వుండగూడదు. ఆహార్యులు యిప్పుడే జరుగవలెను అని కాంగ్రెసువారు మొదటినుంచీ ప్రకటిస్తూనే వున్నారు.

అధినివేశనముల స్వాతంత్ర్యము

ఈ యుద్ధమువిషయములో మిత్రమండలి వారికి కలిగిన అభిప్రాయము మిక్కిలి అసంగతము. యుద్ధము ప్రారంభము కాకపూర్వము ప్రపంచములో వున్నస్థితిని నిలువబెట్టుకొనుటయే మిత్రమండలివారి ముఖ్యోద్దేశమైవున్నది. వీళ్లకుకు జయముకలిగితే ప్రపంచస్థితి యింకా చాలా చెడిపోయేలాగతడు వేస్తాడు గనక ప్రపంచంలో స్వాతంత్ర్యము కలదేశాలప్రాతంత్ర్యమును నిలువబెట్టుటకు యుద్ధముచేస్తున్నామని మిత్రమండలివారు ప్రకటించారుగాని అధినివేశనముల స్వాతంత్ర్యమును గురించి వారెన్నడూ యేమీ చెప్పివుండలేదు. అమెరికావారు నిర్దారణలేని కొన్ని ప్రకటనలను చేశారు.

(3-వ పేజీ చూడుడు)

తాత్కాలిక ప్రభుత్వ మేర్పరచు పద్ధతి

జపానుపట్ల అనుకూలభావం

అంతమొందింపవలసిన ఆవశ్యకత

అమెరికా పూచీని కాంగ్రెసు అంగీకరించునా?

ఢిల్లీ, జూలై 16:—

నేటిదినము ఢిల్లీలో పత్రికాప్రతినిధుల సమావేశంలో కాంగ్రెసు కార్యసంఘమువారి తీర్మానము గురించి అడుగబడిన ప్రశ్నలకు పండిత నెహ్రూ గారు ఈ క్రిందివిధముగ ప్రత్యుత్తర మొసగిరి:—

ఇండియాకు కలిగిన ప్రమాదస్థితికి

ప్ర:-బ్రిటిషువారి అధికారము ఇండియాలో తటాలున తొలగినచో ప్రమాదము కలుగదా?

జె—ప్రమాదము కలుగవచ్చును. వారు సద్భావముతో తమ అధికారమును వదలుకొనియడల ఆప్రమాదము మరింతఅధికమవుతుంది. కాని యిపుడు ఇండియాకు కలిగిన ప్రమాదస్థితికి మించినది మరేదీవుండదు. ఇండియాకు స్వాతంత్ర్యం లభిస్తేగాని శత్రువులతో పోరాడుట కత్యధికమైన ఉత్సాహము ప్రజలకు కలుగదు.

బర్మాగతి ఇండియాకు పట్టగూడదు

ప్ర—ప్రస్తుతస్థితిలో యేమి చేయవలెను?

జె—దీనినిగురించే నేను ఆలోచిస్తున్నాను. ప్రస్తుతస్థితిని యెదుర్కొనుటకు తగినస్థితిలో దేశీయులు లేరు దాని నెదుర్కొనుటకు తగిన సామర్థ్యము ఇండియా దొరతనమునకు కలదని నేననుకోను. బర్మాకు పట్టినగతి ఇండియాకు పట్టగూడదు. ఇండియా బర్మాకంటె విలక్షణముగా వుండవలెను. అందుకు తగిన యేర్పాట్లను చేయుట ముఖ్యకర్తవ్యమైయున్నది.

జపానుపట్ల అనుకూలభావము

ఇండియాలోని ప్రజలలో జపానువారిపట్ల అనుకూలభావము క్రమక్రమంగా అధికమవుతూవున్నట్లు నిర్ధారణయైనది. దీని నడచివేయుటకు 3, 4 నెలలనుంచి మేము గట్టి ప్రయత్నమును చేస్తున్నాము. ప్రజలకు బ్రిటిషువారిపట్ల ప్రతికూలభావము చాలా అధికమయినది. అది జపానువారిపట్ల అనుకూలభావముగా కూడా పరిణమిస్తూవున్నది. జోకియులు కేవలము ఉదాసీనులుగా యెంతమాత్రము వుండగూడదు.

సత్యాగ్రహమువల్ల కలిగేచిక్కులు

సత్యాగ్రహమువల్ల యుద్ధకార్యాలకు నిరోధము కలగడాని కవకాశమున్నది. ఇది ప్రమాదకరమే. ఆలాగు జరుగకుండా చేయుటకు మేము శక్తివంచన లేకుండా పనిచేస్తాము. స్థితిగతులు యిప్పుడున్న రీతిగానే యిటుపైనికూడా వుండుటకు మేమంగీకరించిన యడల యింకా చాలా అధికమైన ప్రమాదమే కలుగుతుంది.

అమెరికా పూచి

అమెరికా విలేఖరి:-యుద్ధము ముగిసిన తరువాత ఇండియాకు స్వాతంత్ర్యమును లభింపజేయుటకు అమెరికాసంయుక్తరాష్ట్రములు మొదలైన మిత్రమండలి దేశాల దొరతనములవారు పూచీపడినయడల కాంగ్రెసువారికి సంతృప్తి కలుగుతుందా?

జె-యుద్ధము ముగిసిన తరువాత జరగబోయేది దానిని గురించి మే మిప్పుడాలోచించుటలేదు. ప్రస్తుతస్థితిని గురించే ఆలోచిస్తున్నాము. బ్రిటనుదొరతనమువారు మొదలయినవారందరూగూడా యిప్పటివలెనే యిటుపైనికూడా పని చేస్తూవుండేయడల చాలా సంతాపకరములున్నూ, హానికరములున్నూ అయిన ఫలితాలు కలుగుతాయని మేము భయపడుతున్నాము.

బ్రిటిషు నౌకానష్టములు

—(:)—

పార్లమెంటుసభలో రహస్యచర్చ

బహిరంగచర్చ జరుగవలెనను కోరిక నిరాకరింపబడుట

లండను, జూలై 16:—

ఇవాళ ప్రభువులసభ, కామన్సుసభ రెండున్నూ రహస్యంగా నౌకానష్టములగురించి చర్చించినవి.

ప్రభువుల సభలో

ప్రభువులసభలో క్రాన్బోరన్ ప్రభువు ఈ పద్ధతిని అంగీకరింపగోరుచూ, "ఇప్పుడుగాని ఇకముందుగాని శత్రువు నౌకాపరిస్థితి గురించి ఎంత తెలుసుకొన్న అతనికి అది నిలవయెత్తు బంగారంవంటి విలువగలదై యుండును. శత్రువుకు ప్రస్తుతం సరిగా పరిస్థితి తెలియనందుకు మాకు మంచి రుజువున్నది. అందువల్ల ఈ వివరాలు శత్రువుకు సాధ్యమైనంత తెలియకుండా ఉంచుటం అవసరం" అని చెప్పెను.

కామన్సుసభలో

కామన్సుసభలో నౌకానష్టములగురించి బహిరంగంగా చర్చించవలెనని వాదించేవారు దీర్ఘంగా ప్రతిపాదనకు వ్యతిరేకంగా మాట్లాడిరి. సభకంతా ఉద్రేకంగా నుండెను. కాని దీర్ఘాలోచనక్రియ ఏమాత్రం చలించలేదు. తీర్మానం పోలుపెట్టగా కార్మిక సభ్యుడు హిన్స్‌లీగారు ఒక్కరే "వద్దు" అని పలికినారు. అవిధంగా కామన్సుసభ, ప్రభువులసభకూడ పోటు లెక్కపెట్టు అవసరంలేకుండానే రహస్యసమావేశానికి ఉపక్రమించినవి.

అధికార ప్రకటన

నౌకాపరిస్థితిగురించి కామన్సుసభ రహస్యముగా నిర్ణయించి లేచినతర్వాత, ప్రభుత్వం వారినే క్లుప్తంగా ప్రకటన చేయబడినది. అది స్పీకరు అధికారంతో చేయబడినది. "సభవారు నౌకా పరిస్థితినిగురించి పరిశీలించి, ప్రభుత్వమువారు చేసిన ప్రకటనకు వినికి." అని ఆ ప్రకటన తెలిపెను.

ఫ్రెంచినావల నాశనం చేస్తే

అన్ని పరిణామాలకు యునైటెడుస్టేట్సు బాధ్యమగును

రూజ్వెల్టుకు లావాలు హెచ్చరిక

జెర్సీను, జూలై 16:—

అలెగ్జాండ్రియాలోని ఫ్రెంచి యుద్ధనావలను బ్రిటిషువారు అమెరికావారి ఆమోదంతో నాశనంచేస్తే, "తర్కబద్ధంగా కలుగగల అన్ని విషమపరిణామాలకు" యునైటెడుస్టేట్సు బాధ్యతవహించవలసి యుంటుందని లావాలు ప్రెసిడెంటు రూజ్వెల్టుకు హెచ్చరిక తెలియజేసెను.

అమెరికను వైఖరి

వాషింగ్టను, జూలై 16:—

ఈసందర్భంలో విచీవారు ఏమన్నాసరే, తమ సూచనలను అంగీకరించకపోతే విచీనావలను సూయజుకాలవద్వారా వెళ్లిపొమ్మని బ్రిటిషువారు ఆజ్ఞాపించినా, వాటిని నాశనంచేసినా న్యాయమే, సమర్థనీయమే యని ప్రెసిడెంటు రూజ్వెల్టు విచీప్రభుత్వానికి హెచ్చరిక చేసి, ఆఖరుమాట చెప్పినారని ఇక్కడ భావిస్తున్నారు. ఏమి జరిగినాసరే విచీయుద్ధనావలు జర్మనులచేతులలో పడగూడదనే నిష్కర్ష భావము ప్రబలియున్నది. "ఇందులో ఒడ్డియున్న విషయములు మహత్తరమైనవి సంగతి చర్యలు పనికిరావు" అని వాషింగ్టన్ స్టార్ ఇవాళ రాత్రి వ్రాసింది.

బ్రిటిషు వైఖరి

లండను, జూలై 16:—

అలెగ్జాండ్రియాలోని ఫ్రెంచి యుద్ధనావలను ఎట్టి సందర్భములలో కూడ శత్రువుచేతులలో పడనిచ్చుటగాని, శత్రు అధీన మగుటగాని బ్రిటిషుప్రభుత్వం జరగనీయదు. వారికి అట్టిఉద్దేశం లేనేలేదు. ఇవాళ లావాలుగారు ప్రచారమంత్రి పాల్ మేరియన్ విచీలో పత్రికాప్రతినిధుల సమావేశంలో చెప్పిన మాటలకు బదులుగా ఇవాళరాత్రి లండనులో ఈ పట్టుదల ప్రకటింపబడినది. యునైటెడుస్టేట్సుప్రభుత్వము ఈ యభిప్రాయముతో పూర్తిగా ఏకీభవిస్తున్నారనుటకు ఇటీవల సమ్మతులెల్సు చేసిన ప్రకటన గట్టి రుజువుగా నున్నది.

ఈజిప్టు ఎడారిలో టాంకులు



నిర్మానుష్యమగు ఈజిప్టు ఎడారిలో జరుగుచున్న భీషణ టాంకు యుద్ధములలో ఉపయోగింపబడుచున్న బ్రిటను టాంకులు.

స్టాలినుగ్రాడుకు 200 మైళ్ల దూరంలో జర్మనుసేనలు

రష్యా జీవనాధారములకు ఉపద్రవము

వరోనెజువద్ద రష్యనులు పులులవలె పోరాడుచున్నారు

లండను, జూలై 16:—

రూటరు మిలిటరివిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ప్రస్తుతం రష్యాలో చెలరేగుచున్న యుద్ధంలో రష్యాకు ప్రాణతుల్యములగు మార్గములకు మహోపద్రవము వాటిల్లుచున్నది. గతసంవత్సరము జర్మనులు మాస్కోవైపు నెట్టుకొని వచ్చినప్పటినుండి ము నిప్పటివరకు యింతఉపద్రవ మెన్నడు కలిగియుండలేదు. పోరాడుచు వెనుకకుతగ్గి అచ్చట తమబలములను కలియదీసుకొని శిక్షణదాడులుచేయు ఏర్పాటులను రష్యా సైనికాధికారు లతిసైపుణ్యముతో గావించియున్నారు. ఐనను రష్యావారికిగల ఆధారములు పర్యాప్తములు. స్టాలిన్‌గ్రాడు సోట్లరు ప్రధానలక్ష్యమై యున్నది. కకాసస్సు నూనెను మధ్యరష్యా, ఉత్తరరష్యా యుద్ధరంగములనుండి తీసికొని వచ్చుటకు యితరమార్గములు కలవు. కాని స్టాలిన్‌గాడు జర్మనులవశమైనను, స్టాలిన్‌గ్రాడు దగ్గరకువచ్చి జర్మనులు గొప్ప విమానదండును ఫిరంగులను నగరముమీద కేంద్రీకరింపగలిగినను రష్యావారి యిబ్బందులు చాలా హెచ్చును. బోగూచారునుండి యిప్పుడు జర్మనులు ముందుకు నెట్టుకొని వచ్చుచున్నారు. డాన్ నది ఆగ్నేయముగా ములుపుతిరుగు ప్రదేశమునుపరిచుకొని జర్మనులు ముందుకు వచ్చుచున్నారు. ఇప్పుడేర్పడిన ఉపద్రవములలో నిది చాలా ముఖ్యమైనది. భూమి మైదానప్రదేశమునుటవలన యంత్ర బలములు విస్తారముగాకల జర్మనులకు స్థితిగతులు యెక్కువ అనుకూలముగా నున్నవి.

స్టాలిన్‌గ్రాడుకు 200 మైళ్ల దూరంలో జర్మను స్థావరములు

లండను, జూలై 16:—

మాస్కోయందలి రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

తమ సేనల వెనుకభాగమును రక్షించుటకు ఘోరముగా పోరాడుచు, దక్షిణరష్యాయందలి సోవియటుసైన్యము లింకను వెనుకతగ్గుచున్నవి. స్టాలిన్‌గ్రాడు టాంకుల నిర్మాణమునకు ప్రసిద్ధిచెందిన నగరము. సోవియటు యూనియనులో మరే ప్రదేశమునందును స్టాలిన్‌గ్రాడులో తయారగు నన్ని టాంకులు తయారగుటలేదు. ఇట్టి స్టాలిన్‌గ్రాడ్ నగరమునకు 200 మైళ్లదూరములో జర్మనులు విమానాశ్రయముల నేర్పరుచుకొనియున్నారు.

వరోనెజువద్ద రష్యావారు పులులవలె పోరాడుచున్నారు

లండన్, జూలై 16:—

మాస్కోయందలి రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

వరోనెజ్ వద్ద రష్యావారు పులులవలె పోరాడుచున్నారు. జర్మనులు పట్టణము వరకు వచ్చినను, దానిని వశపరుచుకొనుటకు వారికి మాటిమాటికి అంతరాయములు కలుగుచున్నవి.

ఘోరముగా పోరాడనిమొదట, మార్షల్ టిమెషెంకోసేవలు జర్మనుల నొకపేటలో నుండి పారద్రోలిరి. రష్యావారి ప్రతిఘటనమునకు వరోనెజ్ నగర మింకను ప్రధానస్థలముగానున్నది. తూర్పుగా జర్మనులు గావించుచున్న పురోగమనము నాపుటకు యిచ్చట రష్యావారు ఘోరముగా పోరాడుచున్నారు. యుద్ధపర్యవసాన మింకను అనిశ్చితముగా నున్నది. నగరముయొక్క ఉత్తరభాగమున జర్మనుల పార్శ్వమునకు రష్యావారు ఒత్తిడి కలిగించుచున్నారు.

దక్షిణమున డాన్ మలుపుతిరుగుప్రదేశములో, సోవియటు సైనికులు మిల్లరోవో ఖాళీచేసిన తరువాత వెనుకకుబోవుచు తమ సేనల వెనుకభాగమును రక్షించుకొనుటకు ఘోరముగా పోరాడుచున్నారు. ఇచ్చట గొప్ప మైదానము కలదు. ఈ మైదానము స్టాలిన్‌గ్రాడుకు 50 మైళ్ళవరకు విస్తరించియున్నది. మిల్లరోవో మాస్కో-వరోనెజ్-రాస్టాఫ్ రైల్వేమీద రాస్టాఫుకు దాదాపు 130 మైళ్లదూరమున నున్నది.

డాన్‌నదిమీద జర్మనులు మొదటిసంతెనకట్టి యిప్పటికి దాదాపు ఒకవారమైనది. కాని జర్మనులు తరంగాకారముగ నగరముమీదికి వచ్చి సడుటకుబదులు వరోనెజ్ నగరమునుపల కందకములు త్రవ్వుకొనుచున్నారు. ఇచ్చట చాలకాలమువరకు యుద్ధము చేయుటకై వారు ఏర్పాటులు చేసుకొనును

(4-వ పేజీ చూడుడు)

చైనీయులు జింగ్టియాన్‌ను తిరిగి పట్టుకొనిరి

—(::)—

జపానువారిని వెంచోవైపునకు తరిమిరి

వెంచోదగ్గర తీవ్రయుద్ధము

చుంకింగు, జూలై 16:—

తూర్పు చెకియాంగులో జపానీయులను వెంచో రేవువైపునకు తరుముచూ చైనీయులు జింగ్టియాన్‌ను తిరిగి పట్టుకొనిరి, అని ఇవాళ (బుధవారం) రాత్రి చైనీయ అధికార ప్రకటన తెలిపినది.

జపానీయులు 500 మంది హతశేషులను తోలోయిరి. వెంచోదగ్గర ఇప్పుడు తీవ్రమైన యుద్ధం జరుగుచున్నది.

తూర్పు కియాంగ్సీలో చైనీయులు పాంగ్యాంగ్ దక్షిణమున జావుటూను తిరిగి ఆక్రమించిరి.

దక్షిణ హోనానులో సియాంగు సమీపమునకూడ చైనీయులు జయంపొందిరి అని ఆ ప్రకటన తెలిపెను.

డెస్మాండు యంగుగారు

ఖైదీగా పట్టుబడిరి

క్రొత్తఢిల్లీ, జూలై 16:—

డెప్టినెంటు కర్నల్ డెస్మాండుయంగుగారు ఎల్ ఆదెం యుద్ధరంగమున కనుమించుటలేదని వెనుకవార్తవచ్చెను. వారికి దెబ్బతగిలినట్లును ఇప్పుడు సమాచారము తెలిసినది.

మధ్య ప్రాచ్యంలో జర్మనులకు ఖైదీగా చిక్కినట్లును, భారతీయసైన్యమునకు సంబంధించిన అధికారిగా వారు పనిచేయుచుండిరి.

రెండో యుద్ధరంగం

అత్యవసరమని సోవియటు ఒత్తిడి

జర్మనులపోటు తగ్గునను ఆశ

వాషింగ్టను, జూలై 17:—

జర్మనులు రష్యాకేశములో చొచ్చుకొని ముందుకు వచ్చుచున్న కొలదియు యూరోపులో రెండవ యుద్ధరంగమును ప్రారంభించవలసినదిగా సోవియటు ప్రభుత్వమువారు యెక్కువగ ఒత్తిడి జేయుచున్నారు. జర్మను సైనిక బలమును ఏకభాగముగా ఒకవైపుకు మరల్చుటకు సైనికకారణములవల్ల నే అవకాశ మేర్పడెనని రష్యనులకు తెలియకపోలేదు. అయినప్పటికిని ప్రస్తుతపరిస్థితిలో వెంటనే అవసరముగా యేదైన చర్య గైకొనవలెనని రష్యనులు తీక్ష్ణముగ భావించుచున్నటుల తెలియుచున్నది. మిత్రమండలి ఐరోపా పశ్చిమభాగమునందు పెద్దదాడి ప్రారంభించే యెడల యీ క్రొత్తపోటు తెరుగొనుటకు రష్యారంగమునుండి తమ సైనికబలములో సగముకైనను జర్మనులు అటు మరల్చుకోక తప్పదని రష్యనుల వాదము. 2వ రంగము నుప్రారంభించుటలో పెద్ద ఉపద్రవమున్నమాట అట్లా ఉండగా, అందువల్ల కొన్ని దేశములలో యెటువంటి మార్పులు గల్గునో భవిష్యత్తు చెప్పలేము. అయినప్పటికి రష్యనులు యేమైనను యీ రెండోరంగాన్ని ప్రారంభించి వచ్చే ఉపద్రవాన్ని యెదుర్కొనటం మంచిదని భావించుచున్నారు.

పసిఫికు యుద్ధసంఘం

మధ్యధరాస్థితి గూర్చి స్థితి

వాషింగ్టను, జూలై 16:—

"ఒక వారదినాలక్రింద ఉన్నస్థితికంటె ఇప్పుడు ఈజిప్టుపరిస్థితి నిశ్చయంగా బాగుపడినది" అని పసిఫిక్ యుద్ధకౌన్సిలు సమావేశం తర్వాత న్యూజిలాండుమంత్రి నాష్ గారు తెలిపినాడు.

రానున్నకిస్టాలు నిజమైన వే కాని రోమెలు సేనలను, ఆటిక్లేకు సేనలను పోల్చిచూస్తే, యుద్ధంపరిసమాప్తి జరుగగలదని అతడు చెప్పెను.

ఇవాళటి పసిఫిక్ కౌన్సిలుసమావేశము ముఖ్యంగా మధ్యధరాపరిస్థితి గురించి చర్చించెను. "అదిపసిఫిక్ ప్రాంతములో గొప్ప పరిణామములను కలుగజేయగలదు. కాబట్టి ఆచర్చ జరిగింది. అంత దూరము ఈజిప్టులోనికి తాము చొరగలిగినందుకు జర్మనులే ఆశ్చర్యపడి యుంటారు, కాని మనంఆశిస్తున్నట్లు ఒకటి రెండు వారాలలో వ్యవహారాలు తలకిందైతే అప్పుడు వారు మరీ విస్మయపడగలరు." అని నాష్ చెప్పెను.



చంటిబిడ్డల క్షేమములో — !

'స్వామీస్ బాలజీవన్'

ఎన్నడూ మరువరాని మహాప్రసాదము

స్వామీస్ బాలజీవన్

బౌ॥ రు 0-6-0
4 బౌ॥ రు 1-4-0

అశ్వినీకుమార్ ఫార్మసీ, నర్సాపురం.

కావలెను

బందరు గవర్నమెంటు హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో రు. 28-2/2-45 స్కేలు జీతముమీద పనిచేయుటకు టెంపొరరీ డ్రిల్లు ఇన్‌స్ట్రక్టరు కావలెను. స్కూలు ఫైనల్ పరీక్ష ప్యాసై, వై. యం. సి. యే కాలేజి డిప్లొమాపాండ, ఫిజికల్ ట్రైనింగ్ టీచర్సు సర్టిఫికేటు కలిగియున్నవారు మాత్రమే దరఖాస్తులు 25-7-42 తేదీలోపల పంపుకోవలెను. పదరు పోస్టుకు టెంపొరరీ లేబరు సబార్డినేటు సర్వీసు రూల్సు వర్తించును.

దరఖాస్తుదారులు వారివారి వయస్సు, కులము వివరించు వారికి వున్న సర్టిఫికేట్లు కాపీలతో దరఖాస్తులు పంపుకోవలెను. ఇంటర్‌వ్యూ చేయుటకు నిర్ణయించబడు దరఖాస్తుదారులకు తెలిపినతోడనే తమ స్వంతి ఖర్చులమీద బందరు రావలసియుండును. షెడ్యూల్డు క్లాసులవారి దరఖాస్తులకు అధిక్యత యీయబడును.

బందరు 15-7-42 } వేమూరి రాంజీరావు, ఆనరరీ కలెక్టరు-పండెంటు

టెండరు నోటీసు

గుంటూరు జిల్లాబోర్డు యింజనీరు

ఈక్రింద నుదహరించిన రెండు పంతెనల కట్టడములకు నీలు చేసి పంపబడు లేక యివ్వబడు టెండర్లను 15-7-42 తేది పగలు 2 గంటలవరకు స్వీకరింపబడునని హిందూ, మద్రాసు మెయిల్, ఆంధ్రపత్రికలలో 29-6-42, 30-6-42, 1-7-42 టెండరు నోటీసు ప్రకటింపబడెను టెండర్లు స్వీకరించు కాలవ్యవధి 31-7-42 తేది 2 గంటలవరకు యివ్వబడునని యిందు మూలముగా ప్రచురపరచడమైనది.

(1) గ్రేటు నార్తరన్ ట్రంకురోడ్డులో 226/3-4 మైలులో కప్పుగంజి వాగుపై అడ్డముగ ఒక్కొక్కటి 30 అడుగులుగల 8 స్పాన్‌ల వంతెనకట్టుట రు. 95,000/-

(2) గ్రేటు నార్తరన్ ట్రంకురోడ్డులో 231/2-3 మైలులో నక్కవాగుపై అడ్డముగ ఒక్కొక్కటి 30 అడుగులుగల 5 స్పాన్‌ల వంతెనకట్టుట. రు 75,000/-

(Sd) P. S. BARBOSA,
Dist. Board Engineer, Guntur

మలేరియా జ్వరపీడితులకు సువార్త

మలేరియా జ్వరపీడితులు హార్లిక్స్‌ను ఆహారముగా సేవించి ఎంతో మేలును పొందినారు. ఇది మంచిగుణము చూపెట్టగలదని డాక్టర్లు నిస్సందేహముగా తెల్పుచున్నారు. కారణ మేమన కష్టసమయములందు మరియు కడుపు నీరసముగా నుండునపుడు హార్లిక్స్ జ్వరపీడితునకహారాన్ని చేయును. కడుపు దుర్బలముగా నుండి, ఏ ఘనఆహారము సహింపక యుండునప్పుడు రోగియొక్క శక్తి తగ్గకుండునట్లు చేయును. ఇది వుండకపంద పుష్టినిచ్చునది. జీర్ణావయవములకు ఏలాటి హాని గలుగజేయదు. జ్వరపు విషమునే శక్తి విహీనమైన నరస్నాయువులకు తిరిగి శక్తిని చేకూర్చును. జ్వరమునుండి రక్షణ పొందుటకు ప్రతి ఇంటిలో హార్లిక్స్ తప్పక యుండవలసినది.

హార్లిక్స్

కోల్పోయిన శక్తి చైతన్యములను చేకూర్చును

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము నెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

నమూనాలేనికో డబ్బు పాపమునేకము. గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, పౌర్ణిలలం పెంపెడి (కీ) రు. 3 కిపా (ప్రైశాతము)

Dr. A. S. Murthy, Chicacole.

ఆర్షరసాయనశాల, ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ శు॥పంచమి
1942 సం॥ జూలై 18 శనివారం
శ॥ సం రా 8-28 పు॥ భ ప 10-42 వర్జ్యం సా 5-59 మొ 7-36 కు.
శు॥ షష్ఠి జూలై 19 ఆదివారం
ఆ॥ షష్ఠి రా 7-58ఉ॥ భ ప 11-0 వర్జ్యం సా 7-21 మొ 8-56 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూలై 17 తేది శుక్రవారము

రష్యావత్తిడి

రష్యాయందు జర్మను పురోగమనముచే పరిస్థితులు క్లిష్టమగుచున్న కొలదియు, జర్మనీకి రెండవవైపున మరియొక యుద్ధరంగమును ప్రారంభింపవలెనని మిత్రమండలిపై సోవియటుల వత్తిడి అధికమగుచున్నదని వాషింగ్టను వార్తలు దెలుపుచున్నవి. ఈ సందర్భమున సోవియటులకోరిక సరియైనది గాదని చెప్పుటకు వీలులేదు. జర్మనీని ఓడింపవలెననినయెడల, రెండువైపులను ఒకేసారిగ యెదిర్చినగాని సాధ్యము గాదని సోవియటు నాయకులు మొదటినుండియు చెప్పుచుండిరి. రష్యాపై హిట్లరు దాడిసాగించి ఒక వత్సరము దాటినది. ఆక్రమిత ఐరోపాదేశముల శక్తి సంపదనంతను సమీకరించుకొని, వాని సహాయముతో హిట్లరు సాగించుచున్న ఉద్ధృతమునంతను రష్యా, ఒక సంవత్సరమునకు పైగా, ఏకాకియై ప్రతిఘటించుచున్నది. గడచిన నెల రోజులలో దక్షిణ రష్యారంగములయందు శత్రుపురోగమనము చేసోవియటు రష్యాస్థితి ప్రస్తుతము క్లిష్టముగ నున్నది. నాజీ సేనలు, డాన్‌నది వంపునంతను వ్యాపించుటకును, డాన్‌నది తూర్పు తీరముమీదుగ వచ్చి, వాల్గానదీ తీరమున గల స్టాలిన్‌గ్రాడు నాక్రమించుకొనుటకును ప్రయత్నించుచున్నారు. వారి ప్రయత్నములు సఫలమగుచో, కాకేసియా ప్రాంతమును మాస్కో-ప్రాంతపు ఉత్తర రష్యాకును సంబంధము లేకుండ శత్రువాహినులు చీల దీయవచ్చును. అపుడీ రెండు ప్రాంతములను వేర్వేరుగ నాక్రమించుకొనుట దుస్సాధ్యము గాదని నాజీనాయకులూహించి యుందురు.

పెట్రోలు బావులు గల కాకేసియా ప్రాంతము శత్రు స్వాధీనమగుచో, శత్రులస్థితి ఇదివరకు కంటె చాల బలవత్తర మగును. అట్టి విషమపరిస్థితులు సంభవింపకుండ నివారించుటకుగాను సోవియటులు, మిత్రమండలిని రెండవ రంగము ప్రారంభింపవలెనని ఆందోళన చేయుచున్నారు. ఫ్రాన్సు యుద్ధము ముగిసి రెండువత్సరములు దాటినది. బ్రిటిషుప్రభుత్వ మటుమ్మట నింతవరకు ఉత్తర ఆఫ్రికాయందును, గ్రీసునందును చిన్నయుద్ధము సాగించుట తప్ప ఐరోపాయం దెక్కడను జర్మనీతో పెద్ద యుద్ధమునందు చిక్కుకొనలేదు. ఈ రెండు వత్సరములుగను బ్రిటను ఆయుధ సామగ్రిని పోగుచేసి నివహములను సమకూర్చి ఉగ్రతగ సిద్ధపరచుకొనుచున్నది. ఇంతకాలమైనను, బ్రిటనుకు, ఐరోపా యుద్ధములలో పాల్గొనగల సాధన సంపత్తి యేర్పడియుండ నని తలంచుట కష్టసాధ్యము. అయినను, రష్యను లింత వత్తిడిచేయుచున్నను గూడ బ్రిటను రెండవరంగమును ప్రారంభింపకపోవుట విచిత్రముగనే కనుపించును. కాని, ఇందుకు కారణము గూడ దురూహ్యముగాదు. మిత్రమండలి ప్రారంభించురంగము, నాజీసేనలలో అధమము సగభాగమునైనను, రష్యానుండి మరల్పగలదిగ నుండవలెను. బ్రిటనునుండిగాని, అమెరికానుండిగాని అందు కనసరమగు సేనను ఆయుధసామగ్రిని ఐరోపాకు చేర్చవలెననినయెడల, ఎన్నియో నౌకలను, వాని రక్షణకు యుద్ధ నౌకాళిలను సమకూర్చుకొనవలసియున్నది. కాని గతఅయిదారు మాసములలో, శత్రుచర్యలవలన, మిత్రమండలి నౌకానష్టము లధికమైనవి. బ్రిటిషు పార్లమెంటునందు ప్రభుత్వ మంత్రులు నౌకానష్టముల స్థితి ఆందోళన కల్గించుచున్నదని దెలుపుచున్నారు. నౌకాపరిస్థితులు అభివృద్ధి పొందువరకు, రెండవ యుద్ధరంగమును దలపెట్టుట కష్టసాధ్యమని వేరుగ చెప్పనక్కరలేదు. అంతియగాక, మిత్రమండలి ఈ రంగమును ప్రారంభించుటకు పూర్వము, దానివలన, స్పెయిను మొదలగు తటస్థరాష్ట్రములు వైఖరియందు గల్గుమార్పులను గూడ గుర్తింపవలసి యుండును. మిత్రమండలి గైకొను చర్యల వలన కొత్తగ మరికొన్ని దేశములు శత్రుపక్షమున యుద్ధమున దిగకుండ చూచుకొనవలసి యున్నది.

ఐనను ప్రస్తుతము మిత్రమండలి కొంత సాహసముతో వ్యవహరింపవలసియున్నది. సోవియటు రష్యాయొక్క ప్రతిఘటన క్షీణించినయెడల, అక్సిసురాజ్యముల నోడించుట కష్టసాధ్య మగునని యెల్లరు నంగీకరించుచునే యున్నారు. కనుక రష్యా ప్రతిఘటన తుదివరకును కొనసాగునటుల జూచుట మిత్రమండలి కర్తవ్యము. అందు కవసర మగుచో—ఎన్నిచిక్కులున్నను గూడ వెంటనే రెండవ రంగమును ప్రారంభించుటకు సంశయింపరాదు.

వైస్‌ఛాన్సలరు పదవికి సర్ ఉస్మాన్‌గారి రాజీనామా

మదరాసు, జూలై 16:—

మదరాసు విశ్వవిద్యాలయపు వైస్‌ఛాన్సలరు పదవికి సర్ మహ్మద్ ఉస్మాన్ గారు జూలై 16వ తేదీ మధ్యాహ్నంనుండి రాజీనామానిచ్చి రిజిస్ట్రారుఅయిన విలియం మాక్లీన్ గారికి చార్జి ఒప్పగించిరి. మాక్లీన్ గారు రిజిస్ట్రారుపదవితో పాటు వైస్‌ఛాన్సలరు పనిని డాక్టరు తాత్కాలికముగా చూస్తుంటారు.

మరి ఇరువురుసభ్యుల రాజీనామా

మద్రాసు, జూలై 16:—

మదరాసు శాసనసభల సభ్యత్వమునకు రాజీనామా నిచ్చిన 8 మంది కాంగ్రెసు సభ్యులతోబాటు మధుర కాంగ్రెసు శాసనసభ్యుడు కే. యస్. అబ్దుల్ కథరు రేథరు గారు అసెంబ్లీ సభ్యత్వమునకు నేడు రాజీనామా నొసంగిరి.

శ్రీ యల్. కృష్ణస్వామి భారతి గారు

మదరాసు, జూలై 16:—

శ్రీ యల్. కృష్ణస్వామి భారతి యం. యల్. ఏ. గారు (మధుర) అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామాను మదరాసు గవర్నరు గారికి పంపినారు.

మౌలానా అజద్‌గారి అస్వస్థత

న్యూఢిల్లీ, జూలై 16.—

రాష్ట్రపతి మౌలానా అబుల్ కలాంఅజద్ గారికి వర్ధాలనుండి ఢిల్లీకి ప్రయాణంచేసి నపుడు జ్వరమువచ్చి వారు బాధపడుచున్నట్లును అందువల్ల ఢిల్లీలో తన కార్యక్రమము లన్నిటిని మానినట్లును తెలుస్తున్నది.

ఈజిప్టులో గొప్ప టాంకుయుద్ధములు

శత్రువు తిరోగమనము-అటుపిమ్మట పురోగమనము

అలామీన్ ప్రాంతమధ్యభాగమున సమర విజృంభణము

ఉత్తరభాగమున టెలెలెయిసాకొండ జర్మనువశమైనది

కైరో, జూలై 16:—

అలామీన్ ప్రాంతి మధ్యభాగమున 8 వ బ్రిటిషుసైన్యము 7 మైళ్ళుగుండుకుపోయి కొండయొక్క పడమటి భాగమును పట్టుకొనెను గాని దానిని తిరిగి వశపరచుకొనుటకై జర్మనులు గొప్పటాంకులదళములను తెచ్చి పెద్దయెత్తున యుద్ధము ప్రారంభించిరి.

గొప్ప టాంకుయుద్ధములు

లండను, జూలై 16:—

నేడు వెలువడిన బ్రిటిషుప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

"అలామీన్ ప్రాంత మధ్యభాగమున 14 వ తేది మంగళవారం తెల్లవారుజామున కొండయొక్క పడమటి భాగమును బ్రిటిషు పక్షమున నాక్రమించి కొంతమంది జర్మనులను ఖైదీలుగా పట్టుకొనిరి.

బుధవారం మధ్యాహ్నం టాంకుల సహాయముతో ఈ కొండభాగముమీదనుండి బ్రిటిషువారిని తరిమివేయు ఉద్దేశ్యముతో శత్రువు మొట్టమొదటిసారి దాడి జరిపెనుగాని ప్రయోజన రహితమైనది.

బుధవారం సాయంత్రం 6 గంటలకు శత్రువు రెండవసారి దాడి మొదలుపెట్టి టాంకులను కాల్బలములను టాంకుసైనికులను విరివిగా కొని తెచ్చెను. ఈ యుద్ధఫలితమేమైనదో సరిగా తెలియలేదు గాని జర్మనులు ఇచ్చట కొండమీద కొద్దిస్థలమును తిరిగి ఆక్రమించినట్లు తెలిసినది. మొదటిదాడి కన్న రెండవసారి దాడి చాలా భీషణమైనది. బుధవారం రాత్రి ప్రారంభమైన టాంకు యుద్ధము గురువారమంతయు కొనసాగెను.

బ్రిటిషువారి క్రొత్తయుద్ధతంత్రము

జర్మనులు దాడులుజరుపుచుండగా బ్రిటిషువారిప్పుడు కేవలము స్వరక్షణ ప్రయత్నములలో నుండుటలేదు. ఒకచోట శత్రువు విజృంభించినచో అచ్చట తమను తాము రక్షించుకొనుచు జర్మను గమనమును నిరోధించుచు వేరొకచోట శత్రువుపైన బలమైన దెబ్బ కొట్టుచున్నారు. ఉత్తరభాగమున జర్మనులు టిలెలెయిసాలో కొండను పట్టుకొనగా, మధ్యభాగమున బ్రిటిషు సైన్యము శత్రువును తరిమివేయుచు బుధవారంనాడు గావించిన పురోగమనమే ఇందుకు నిదర్శనము. ఉత్తరభాగమున కోస్తానుండి జర్మను సేనలు, మధ్యభాగమునకు వచ్చుటకు ఈ బిటిషు పురోగమనమువల్ల ఆటంక మేర్పడెను.

టాంకు యుద్ధ ప్రావీణ్యము

అలామీన్ ప్రాంత మధ్యభాగమున గురువార మంతయు విడువకుండ కొనసాగుచున్న టాంకు యుద్ధముయొక్క ఫలితమును బట్టి జర్మనులు పడమటి యెడారినిదాటి అలెగ్జాండ్రియావంకకు ముందుకుపోగలుగురా లేక అక్కడినుండి వెనుకకు తగ్గవలసియుండునా అనువిషయము నిర్ణయము కాగలదు.

అలామీన్‌వద్ద జర్మను సంరంభము అరికట్టబడినదాదిగా ఇంతవరకు అలామీన్ ప్రాంతమున ఉభయపక్షముల టాంకులు ఆవహమునకు దిగలేదు. ఇందుకు ఇదే ప్రథమము.

ఉత్తరభాగమున యుద్ధము

అలామీన్ ప్రాంత ఉత్తర భాగమునకు కొంచెము పడమరగానున్న టిలెలెయిసాలో కొండనుండి ఆస్ట్రేలియనులను తరుమగొట్టి జర్మనులు దానిని ఆక్రమించుకొనినట్లు బ్రిటిషుప్రకటనలో కలదు. ఈ కొండను అంతకుముందు బ్రిటిషువారు స్వాధీనపరచుకొనిరిగాని మరలవారిచేతినుండి జారిపోయెను. ఇచ్చటి యుద్ధమును గురించి తర్వాత వార్తలేవియులేవు. గాని మరల బ్రిటిషుబలమిచ్చట స్థిరపడునని తలచుట కవకాశములుకలవు. టిలెలెయిసా వైల్వేస్టేషను జర్మనులకు పట్టుపడినను ఎక్కువకాలము వారిచేతిలో నిలువలేదు.

ఇప్పటి పరిస్థితి

టిలెలెయిసాలోనున్న కొండయొక్క కూర్పుకొన జర్మనులచేత జిక్కినది. అలామీన్ ప్రాంత మధ్యభాగమునన్నున్న ఈకొండయొక్క పడమటికొనను బ్రిటిషువారు పురోగమనఫలితంగా ఆక్రమించుకొనగలిగిరి. పడమటికొనలో కొంతభాగమును జర్మనులు తిరుగుదాడిసలిపి మరల తమపరము చేసికొనిరని ఇటీవల వచ్చినవార్తలలోకలదు.

ఎవరిది వైచేయి?

ఉత్తరభాగమునకు పడమర టిలెలెయ్యిసాలో ఒకచోట శత్రువుపైచేయియైన మాట నిజమేకాని మధ్యభాగమున బ్రిటిషువారి విజృంభణము ముందు ఇది ఎన్నతగ్గదికాదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాసెను.

ఉత్తరభాగమునను శత్రుపురోగమనము నిలువరింప బడగలదని ఇతని అభిప్రాయము. బ్రిటిషు రక్షణలను భేదించి జర్మనులు ఇచ్చట సందుచేసుకొనిన చోట్లను బ్రిటిషుసేనలు నింపగల వని ఇతను ధైర్యముగా చెప్పెను.

క్రీటునుండి జర్మనుసేనలు

క్రీటునుండి జర్మనుసేన విమానములపై ఈజిప్టుకు వచ్చినదని బయలుదేరినవార్తలు కేవలము సత్యదూరమనుటకు వీలులేదు. కాని ఎక్కువసేన వచ్చినదనుటకుగాని టాంకుదళములు వచ్చినవనిగాని తలచుటకు తగిన కారణము కనుపించదు.

త్వరలో పరిపూర్ణత చెందు ఉద్యమము

—(:)—

పూర్తిగ అహింసపై ఆధారపడియుండును

కార్యసంఘ తీర్మానంపై

డా॥ పట్టాభిగారి వివరణ

(ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, జూలై 16:—

డా॥ పట్టాభి సీతారామయ్యగారు నేటి ఉదయము వాగ్దానంనుండి కాంగ్రెసు వర్కింగు కమిటీ మీటింగనంతరము బందరు పోవుచుండిరి. బెజవాడ ప్లాటుఫారమునద్ద పత్రికావిలేఖరులు వారిని సందర్శించి కాంగ్రెసు తీర్మానాంతరార్థమును విశదీకరించమనికోరిరి.

కథానాయకుడైన గాంధిగారే తమ స్టేటుమెంటునందు స్పష్టీకరించిరనియూ, తానిక వేరే చెప్పేది లేదనియూ చెప్పిరి.

అయినను కొన్నిప్రశ్నలు వేయగా ఈ క్రింది సమాధానములు నిచ్చిరి.

స్వదేశసంస్థానాలు

ప్ర:— రాబోయే కాంగ్రెసుద్యమము స్వదేశసంస్థానములందుగూడా లేవనీయబడునా?

జ:— భారతదేశ మంతటా ఒక్కసారి ఉద్యమము ప్రారంభించబడును. స్వదేశ సంస్థానములు ఒక్కటే బ్రిటిషు ఇండియా ఒక్కటే. ప్రారంభించబోయే గాంధిగారి ఉద్యమము కోదినుండి జరుగుతుందనుట సత్యదూరమే. ఉద్యమములను సంఘటితీకరించి అహింసా మూలసూత్రముపైన నడుపబడును.

ఈ ఉద్యమము ప్రజలందరికీ వర్తించునందు కాణములను పెకెటింగుచేయుటవిషయంలో యేవిధమైన అల్లరులు గాని దెబ్బలాటలు గాని జరగు ఆస్కారము లేకుండా చేయవలెనని గాంధిగారి యుద్దేశము.

పూర్తి అహింస

ప్రతివ్యక్తియు పరిస్థితులను గమనించి తదనుగుణ్యంగా కార్యక్రమాన్ని యేర్పాటు చేసుకోవలెను. అయితే ప్రాథమికంగా అహింసా సిద్ధాంతములు నడవరానివిగా యుండవలెను. అయితే ప్రతిఘాతాగ్రహీంయూ యీతమవ నూలువడక నడవరము లేదు యెవరూ దైలునిబంధనల నుల్లంఘించరాదు. నిరాహారదీక్షలకు గడంగరాదు. ఉద్యమము మెగాస్తగా ప్రారంభించబడదు. గాని త్వరలో పరిపూర్ణత చెందేలాగున నుండును. ఆలస్యంగాను, బాధాజనకంగా నుండదు. త్వరితలేగమనము నుండును.

అమెరికా రాయబారం జరుపునా?

ప్ర:-అమెరికావారేమైన రాయబారము జరుపు మనవలున్నవా?

జ:-అని బ్రిటిషువారిపని. అమెరికావారి సౌహార్దమునుగురించి హిందూదేశము మట్లాడడము బ్రిటిషువారిని చిన్నపుచ్చినట్లవుతుంది రాయబారాలు అమెరికాద్వారా నడపడము విషయాలన్ని బ్రిటిషువారే జాగ్రత్తవహిస్తారు. యెందుకంటే హిందూదేశము యొక్క స్వాతంత్ర్యము బ్రిటిషువారితోనే యిప్పుడు అమెరికావారికంటే. బ్రిటను మరికా పార్శ్వజ్ఞమనో, లేక బ్రిటనమరికా కూటమనలనో స్థాపించ వద్దేశించినట్లు కనబడుచున్నది. అదిగాక హిందూదేశమును వారి కండగా చేసుకోవడం వారి ముఖ్యోద్దేశము.

ఉపవాస దీక్ష

గాంధిగారిచుట్టుయుమునాల ఉపద్రవము గావుంటుని చెప్పుమన్నారు. వారు ఉపవాసదీక్ష మనోకపాలి ప్రాణపదిరా యని అడుగగా, గాంధిగారికి స్వేచ్ఛ ప్రభుత్వము వారిచ్చినంతకాలము నిరాహారదీక్ష పూనరని పట్టాభిగారు చెప్పిరి.

పిడుగువంటి పటేలు తంతి

వోటింగు విపరాలు

పార్టీమీటింగు ముచ్చట్లు

మద్రాసు, జూలై 17:—

గత ఏప్రిల్ 23 వ తేదీన హిందీప్రచార సభలో జరిగిన పార్టీ మీటింగులో గనిపించిన నిశ్శబ్దగాని, గాంభీర్యంగాని, మొన్న జరిగిన సభలో గోచరించలేదు. అందు పత్రికల వారికి ప్రవేశం ఇవ్వడం ప్రత్యేకవిశేషం. హరిః ఓం అని శ్రీ రాజగోపాలాచారిగారు లేచేటప్పటికే కరంటుగారు కత్తికి పదును బెట్టడం మొదలెట్టాడు. ఒక్కొక్క సందర్భంలో సభ ఇది సంతేమార్కెటా, చాపలబజారా అని కొందరుసభ్యులకు అనిపించిందంటే అతిశయోక్తికాదు. సభ్యులకు న్యూనత ఆపాదించటం సంకల్పంకాదు. రాజాజి ముఖారారు మూడువిధాలుగా చేశారు. వెనుకటి దఫా కలిసి ఓటుచేసినవారు ఆయనతో ముందుగూడా నడవదలచుకున్నవారు రాజీనామాలు నిచ్చారు. ఇంకొకవర్గంవారు ఓటు మాత్రం ఆయన కనుకూలంగా ఇచ్చారు. వెనుక ఆయనకు ఓటిచ్చినా మరొక వర్గం వారు తటస్థంగా ఊరుకున్నారు. భక్తవత్సలంగారి ఏకగ్రీవపు ఎన్నిక రాజాజికి పాఠం చెప్పటానికేనని కొందరన్నారు.

* * *

అసలు మొదటినుంచి చొక్కలింగంగారి కన్వీనరుతీర్మానం, ముత్తురంగంగారి తీర్మానాలే ప్రధానంగా సభ్యులు చర్చించుకున్నారు. పటేల్‌గారి తంతివచ్చి కన్వీనరు తీర్మానాన్ని ఖాయంచేసింది. లేకపోయినట్లైతే పార్టీలీడరు ఎన్నికజరిగేది. శాసనసభ్యులంతా రెండుముఠాలుగా విడిపోవలసివచ్చేది ఎన్నిక జరగవలసిఉంటుందేమోనని బాలటు బాక్సులు సిద్ధంగా అమర్చివెచ్చారు. ఇటు ప్రకాశంగారిని తమిళులే ప్రతిపాదించి బలపరచేవారు. ఇంకోవర్గంవారు గోపాలరెడ్డిగారినిలబెట్టేవారమనుకున్నారు. పటేల్‌గారి తంతి రాకపోతే ఎన్నిక జరగవలసివస్తే ప్రకాశంగారికి ఎదురుగా ఏఐ భ్యర్థిని ఉంచినా సభ్యులు ఓడించితీరేవారే.

* * *

పటేల్‌గారి తంతి ఇప్పుడున్న కలవరాన్ని బట్టి ముందు శాసనసభాపక్షం నడిచేఎత్తు లేదు కాబట్టి పార్టీ నాయకుని ఎన్నిక జరపవద్దు అని పటేల్‌గారి తంతి పిడుగులా పడ్డందుకు ఆంధ్రసభ్యులు కొందరు ఆగ్రహాన్ని వెలిగ్రక్కారు. దీన్నెవరో పురికొల్పారన్నారు. ఏమైతేనేం పోస్టాఫీసులాంటి కన్వీనరు పదవికి ఆంధ్ర తమిళ భేదం ఎందుకని ఆంధ్ర తమిళ పేచీపెట్టక ఆంధ్రులు తమిళుడైన భక్తవత్సలంగారి పేరే సూచించి తమిళుల ఆదరాన్ని చూరగొన్నారు. పార్టీ లీడరు ఎన్నికనేది జరిగితే తమిళులు ఆంధ్రులకు అల్లాంటి ఆదరాన్నే చూపియుండేవారు.

* * *

వెనుకటి సమావేశంలో చెవులుదోరచెట్టుకొని చాతకపక్షుల్లా రాజాజీ ఉపన్యాసారాన్ని గ్రోలినసభ్యులకు ఈదఫా ఆయన ఉపన్యాసంకంటకంగాతోచింది. నేనుకాంగ్రెసుకు హానిచెయ్యవలచిన వాణ్ణి గాదంటూనే కాంగ్రెసుమీద రాజాజీఖారాలు మిరియాలు నూరారు. శాసనసభ్యులు గైకొన్నప్రమాణం శాసనసభ వ్యవహారాలకేగాని కాంగ్రెసు కార్యాలకు గాదని రాజాజీ చెప్పినపుడు ఈయన సమయానుకూలార్థాలను కలిపించగల బుద్ధినిధివంగలవారని ముత్తురంగంగారి రెత్తిపొడిచారు. రామలింగంచెట్టిగారు రాజాజీ వైఖరిని ఆక్షేపించారు.

* * *

రాజాజీ రాజీనామానిచ్చి తొలిగాక మాధవమీనన్‌గారధ్యక్షస్థానంలోకి వచ్చాక, వరదాచారిగారు రాజాజీ పార్టీలీడరుగ చేసినసేవ నన్నడిస్తూ ముత్తురంగంగారు తీర్మానాలు ప్రతిపాదించటానికి లేవవలసిందిగ అధ్యక్షులు కోరటంతోటే లేచారు. స్పీకరుగారిమాట, రాజీనామానిచ్చిన ఇతర సభ్యుల మాట చేర్చంపని యింకోరందుకున్నారు. తరువాత పావుకాశంగా దాన్ని వరదాచారిగారు ప్రతిపాదించవచ్చునని అధ్యక్షులన్నారుగాని సభ్యులకు మళ్లీ ఆ గొడవపట్టలేదు. ఆ ప్రతిపాదనతి ఏమైందో మళ్లీ ఎవరూ గుర్తుచేసినట్లూ పోలేదు.

తమిళ కార్యసంఘంవారి తీర్మానవర్షన గూర్చి సభ్యులకు రాజాజీ చెప్పుకుంటూంటే కరంట్‌గారు సాంఘికాలు ప్రకటన పట్టి గట్టించిరి. తీర్మానాలపై రాజాజీవర్గంవారికి మాట్లాడ్డానికి అవకాశం కాస్తు ఇవ్వడం జరిగింది. అల్పాభిప్రాయం తీర్మానాల్ని సమర్థిస్తూ, ఆర్టీ మంది మాట్లాడినారేలేదు. అయిదేండ్లు నిరంకుశంగా సభ్యులపేరు నోరెత్తకుండా పార్టీ మీటింగులు డిక్టేటరుగ నడిపించాడన్న రాజాజీ, నిన్న సభకంట్రోలు వాదనకు మనోకపాలి ప్రాణపదిరా యని అడుగగా, గాంధిగారికి స్వేచ్ఛ ప్రభుత్వము వారిచ్చినంతకాలము నిరాహారదీక్ష పూనరని పట్టాభిగారు చెప్పిరి.

లు చెయ్యలేకపోయ్యాయంటే ఆయనస్థితి జాలిగొలిపింది.

* * *

రాజాజీ ఆయన ముఖ్యానుచరవర్గం, ముత్తురంగంగార్లు ఉపన్యాసాలు, పార్టీ లీడరుఎన్నిక జరపాలని లేదా వాయిదా వెయ్యాలని గిరి, విశ్వనాథంగారల పట్టు, కరంట్‌గారి సవాళ్లు సభలో ఉద్రేకాన్ని కలిగించాయి. అప్పుడు ఆవేశాలు ఆకాశాన్నంటాయి. అయిదుగంటలు సభ ఏకతాకిని జరిగేప్పటికి సభకువచ్చిన 111 సభ్యులకు, ఓటింగు మేరకూ సుమారు 80 మంది సభ్యులకన్న ఎక్కువమంది మిగలలేదు. ఆక్రితం రోజు తమిళ, ఆంధ్ర కాంగ్రెసు సంఘాల వారు శాసనసభ్యుల సమావేశాలు జరిపి ఫలానా విధంగా ఓటువెయ్య కోరారని కొందరు సభ్యులకు కంటకమైంది.

* * *

కొందరికి ఇష్టంలేకపోయినా, కళావారి దర్శకత్వాన కన్వీనరు ఎన్నిక ఏకగ్రీవంగానే జరగటంవల్ల సభ విభజింపబడవలసిన అవసరం లేకపోయింది. అసలు తీర్మానాలు చెప్పేప్పటికి, 2 ముఠాలుగ చీలారు. మొదటి తీర్మానానికి అనుకూలురు 54 గురు. ప్రతికూలురు 19 గురు. ప్రచారఖండన తీర్మానానికి అనుకూలురు 50 మంది. ప్రతికూలురు 27 గురు. సభలో విశేషం, కాశేశ్వరరావుగారు వెనుకటి తీర్మానాలు రద్దుచెయ్యొద్దనీ, వ్యతిరేక ప్రచారం ఖండించవద్దని ఆక్షేపించటం కొందరి కాశ్చర్యం కలిగించింది. మాజీ పార్లమెంటరీ సెక్రటరీలు ఆంధ్రులు ముగ్గురు ఓటింగు లేక తటస్థంగా వున్నారు.

* * *

ఆంధ్ర మాజీమంత్రి ఒకరుగూడా తటస్థంగా ఉన్నారు. ఆంధ్రుల్లో చిత్తూరుజిల్లాసభ్యులు ముగ్గురు రెండుతీర్మానాలకు వ్యతిరేకంగా ఓటుచేశారు. హిందూపురం సభ్యులొకరు రెండోభాగానికి వ్యతిరేకంగా ఓటుచేశారు. అయిదేండ్లు ఆయుర్దాయంనిండి గవర్నరుచే ఆయుస్సు పోయబడిన ఈ సభకు లీడరు, స్పీకరు ప్రస్తుతం పట్టుదలకు, ప్రతిష్ఠకు రాజీనామా లిచ్చినా, గాంధీఉద్యమం వస్తే చేరకతప్పదని సభ్యులు అనుకుంటూ తరలిపోయ్యారు. (సంజయుడు)

ఇండియాలో స్టాండర్డు టైము

ఒక గంట ముందుగా నుంచబడును

న్యూఢిల్లీ, జూలై 16:—

రాబోవు సెప్టెంబరు 1 వ తేదీనుండి ఇండియాలో అన్నిరాష్ట్రాలలో స్టాండర్డు టైము ఒక గంట ముందుగా నుంచుటకు ఉద్దేశింపబడియున్నదని తెలుస్తున్నది. ఈ మార్పునుగూర్చి రాష్ట్రీయ ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుపకోరుతూ ఇండియా ప్రభుత్వం వ్రాసియున్నది. ఇండియా యంతటను ఒకే స్టాండర్డు టైము యుండుట అవసరమని సైనికాధికారులు అభిప్రాయపడుచున్నట్లును శీతకాలంలో విద్యుచ్ఛక్తి అవసరముగా ఎక్కువ ఖర్చుకాకుండునట్లు ఆఫీసు వేళలు ఒక గంటముందుగా పెట్టుట మంచిదనియు నెంచబడుచున్నది.

మదరాసు రాష్ట్రంలోగూడ జరుగును

మదరాసు, జూలై 16:—

చలికాలంలో పగలు తక్కువగానుండుటను కనుక పని ఒకగంట ముందుగ మొదలిడి, ఎలక్ట్రికుఖర్చు తగ్గించుదమనుద్దేశంతోను, ఇండియా అన్నిరాష్ట్రములందు ఒకవిధమగు గంటల నియమముండుట మంచిదని నిశ్చయించి ఇండియా ప్రభుత్వంవారు అన్నిరాష్ట్రాలలో వాచీలను ఒక్కగంట ముందుకు త్రిప్పి, వేళలు చుచుకొనవలెనని నిర్ణయించిరి. యుద్ధసమయమునందు మిలిటరివారి సదుపాయము దృష్టించి చేయబడిన ఏర్పాటుగనుక, మదరాసు ప్రభుత్వంవారుగూడ యిందు కంగీకరించిరనియు సెప్టెంబరు 1 వ తేదీ నుండి యీ రాష్ట్రంలోగూడ యీ పద్ధతి అమలు జరుగునని యూఢీగ తెలియుచున్నది.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూలై 17:—

శ్రీ రా॥ బి ఎ. లక్ష్మీనారాయణరావుగారు, మదరాసు టెండరింగు ఇంజనీరు జూలయి 13 నుండి మరో 19 దినములు సలవుపంగబడిరి.

యం. డబ్ల్యు. ప్రిస్టిలీగారిని గ్రామ్సుపోర్టు బోర్డు సభ్యులుగ ప్రభుత్వంవారు నియమించిరి.

కలకత్తామెయిలు వేళదయం 1½ గంటలఆస్యంగా వచ్చింది.

తల్లి లారా!

దేశముయొక్క భవిష్యదాశలను మీ బిడ్డల ఆరోగ్యము ముఖ్యముగా మీ గర్భాశయపు ఆరోగ్యముమీదనే ఆధారపడి యున్నదని మరువకుడు. ప్రసిద్ధికెక్కిన గర్భాశయ టానిక్

యుటెరస్

బి. సి. పి. డబ్లియు. బ్రాండు విత్రో అశోకా వాడుడు.

మీ బాధలను, సంకటము లన్నిటిని పోగొట్టును. ఇది బాధలకు, ఋతుకాలము యొక్క క్రమభంగములకు, రక్తము కూడుకొనిన దీర్ఘవ్యాధులకు గర్భాశయములందు మంటలకు, స్త్రీల తదితర వ్యాధులకు మిక్కిలి ఉపయోగకారి.

BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY.
మద్రాసు ఏజెంట్లు:— యస్. దేశాయ్ గౌండర్ & కో., 41 బందర్ వీధి.

కేరళ రోజ్ సోప్
అందమును చేకూర్చును

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిద్రాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలివీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

మనవి

సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయం.

శ్రీ సంజీవిని ఆయుర్వేద ఫార్మసి,

హెడ్ ఆఫీసు, భీమవరం పి॥గో॥ (తిజిష్టర్డు)
క్యాటలాగు ఉచితము.

"పుంసత్త ఖర్జూరపు పండ్లు" "అమృతతిలా"

ఎండినపచ్చిక వర్షమువల్ల మొలచినట్లు నవయవ్వనము, వీర్యపటుత్వము, దీర్ఘాయుష్కలనము కలిగించుడమే గాక శక్తి అద్భుతముగా కలిగించి జీవనరసములకు శక్తి యిచ్చును. నీళ్లతో కూడ యింద్రియము పోవుట నిలిపి స్త్రీపురుషులకు సమానప్రేమ స్త్రీ వశీకరము కలిగించును. మోసమని భావించక యిది కడపటిముందుగా వాడి చూడుడు. 22 పండ్లుగల డబ్బా 1 న్ని, అమృతతిలా సీసా 1 న్ని చేర్చి రు. 6-0-0 పోస్టుఖర్చు. అ. 10

రాజవైద్య H. M. కమాలుద్దీన్, కార్వేటినగరం, (చిత్తూరు జిల్లా.)

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్

మరలా మదరాసు చేరినారు.

ఉషానాటకము – పునర్ముద్రితమై ఇప్పుడే వెలువడినది రు. 1-0-0

కథాసరిత్సాగరము 4 భాగము వెలువడినది. 6 భాగములును సిద్ధముగా నున్నవి. పూర్తి సెట్టు రు. 7-8-0

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,
4, మల్లికేశ్వరగుడివీధి, లింగిచెట్టివీధి,
జి. టి., మదరాసు.

కార్యసంఘ తీర్మానం: నెహ్రూ వివరణ

(1-వ పేజి తరువాయి)

బ్రిటిషువారు నిర్ధారణలేని ప్రకటనలను కూడా చెయ్యలేదు.

అమెరికావారు ఘనాచీఫడిక్లరేషన్ లాంటి లాభం కలుగుతుందికాని శత్రువులు దేశమును ఆక్రమించకుండా చేయుట కెప్పుడేమి చేయవలెను?

ఏమి జరుగుతుంది?

ప్ర:-బ్రిటిషువారి పరిపాలనము తొలగిన సమ్మెట లేమి జరుగుతుంది?

నెహ్రూ—సైనికసంబంధములో వివిధమైన గొప్పమార్పున్ను జరుగును. బ్రిటిషు సేనలు మిత్రమండలి సేనలుకూడా యిండియాలో వుంటాయి. మూలాధారముమాత్రము మారుతుంది. ఇండియాలో స్థిరమైన ప్రభుత్వము యేర్పడిన యడల నిర్మాణ మిప్పటికంటే అనేక రెట్లు అధికమవుతుంది అని ఇండియాలోని పారిశ్రామికులే అమెరికా టెక్నికలుమిషను నాయకుడైన గ్రాడీ రితోను, ఆ మిషనువారితోను చెప్పారు. మేము తమ దేశముకొరకే వస్తువులను నిర్మిస్తున్నామనే భావము అప్పుడు పారిశ్రామికులకు కలుగుతుంది గనుక నిర్మాణము చాలా అధికమవుతుంది.

రక్షణబలం అధికమగును

హోమ్‌గార్డు దళములు పౌరసైన్యములు మొదలయినవాటి సంఖ్య చాలా అధికమవుతుంది. అవసరముకలిగితే వీరు శత్రువులతో యుద్ధము కూడా చేస్తారు. అంతవరకు యిప్పుడు సైనికులు చేస్తూవున్న యితరపనులన్నిటిని వీరు చేస్తూవుంటారు గనక సైనికులిటువంటి పనులను చేయవలసిన అవసరముండదు.

ప్రభుత్వాధికారం మారుట

అమెరికా విలేఖరి—ప్రభుత్వ సంఘము నేర్పాటుచేయుటను గురించి మీరాలోచించారా?

నెహ్రూ—తొలిపుడు ఇండియాలో ప్రభుత్వాధికారమును వదలినయడల తమకింకా చాలా అధికమైన లాభము కలుగుతుందని బ్రిటను దొరతనమువారికి నమ్మకము కలిగినయడల వారాసితిగా ప్రకటన చేస్తారు. వారు సదాశయముతో యీలాగు ప్రకటనచేస్తే ఇండియాలో ప్రభుత్వము యిప్పటివలెనే నిరంతరాయముగా జరుగుతూనే వుంటుంది. ప్రభుత్వాధికారము నిరోధము లేకుండా భారతీయులకు లభించవలెను.

అఖిలపక్ష ప్రభుత్వము

తాత్కాలిక ప్రభుత్వ సంఘములో ముఖ్యులైన అన్నిపక్షముల ప్రతినిధులున్నూ వుంటారు. ఇటువంటి ప్రభుత్వము నేర్పరుచుటకు పూనుకొనదలచిన నాయకుడు కాంగ్రెసు ముస్లింలీగు మొదలైన అన్ని పార్టీలకు సంతృప్తికరమైన ప్రభుత్వవిధానమును సిద్ధపరచవలెను. అన్ని పార్టీలకు సమగ్రమైన యేకీభావము కలగవలెను. దేశములోని స్థితిగతులనుబట్టి యీపరిణామము గురుపూనుకున్నాకూడా అది కొనసాగుతుందనే నేను నమ్ముతున్నాను. ఆ వ్యక్తియొక్క విధిక్యతవల్ల గాక, పరిస్థితుల పరిణామవల్లనే యిది కొనసాగుతుంది. బ్రిటిషువారు నిర్మల భావముతో యీ ప్రకటనను చేసిన యడల అన్నిపనులున్నూ నిమ్మకు నీరెత్తినట్లు సక్రమంగా జరిగిపోతాయి.

రాజప్రతినిధి ఆజ్ఞాపించడమంటూ వుండదు

వివిధపార్టీల ప్రతినిధులు కలసి ఆలోచించి తాత్కాలిక ప్రభుత్వము నేర్పాటుచేస్తారు. ప్రధానమంత్రియైనవారు రాజప్రతినిధి తనభవనములోకూర్చుని ఆజ్ఞాపించుపద్ధతి వుండదు.

అహింస ప్రజలకుగాని సైన్యములకు కాదు

అహింస యితరప్రజలకుగాని సైనికులకు కాదు. ఇండియాలో నివసించిన భారతీయులందరు ఆయుధములను ధరించే శత్రువులతో యుద్ధముచేస్తారు. ముందు తండ్రుడు రంగములలో భారతసేనలకు పరాజయము కలిగినాకూడా వారు తమదీయసంగా శత్రువులతో పోరాడుతూనేవుండవలెను. అందుకు తగినంత అధికముగా ధైర్యశౌర్యసాహసాదులు ప్రజలందరిలోను కూడా కలుగవలెను.

ఈ యుద్ధము మరిపక పెద్దయుద్ధములో వకభాగమే

ఆర్థికములు జాతిసంబంధములు అధినివేశనముల సంబంధములు మొదలైన అనేక కారణములవల్ల ప్రపంచమంతటిలో మిక్కిలి ప్రబలమైన యుద్ధము చాలాకాలమునుంచిన్నీ జరుగుతూనేవుంది. ఈ యుద్ధముకూడా దానిలో వకభాగమె. ఈ యుద్ధము ముగిసినా కూడా దీనికి మాతృకయైన పెద్దయుద్ధము జరుగుతూనేవుంటుంది. దీనిని గురించి యాజులపట్టుగారు కొంతవరకు తెలుసుకోగలిగారు గాని చర్చిలుగారేమో తెలుసుకొన్నట్లు కనపడదు.

క్రిప్సుగారి ప్రయత్నము విఫలమైన విధం

ప్రశ్న:-క్రిప్సుగారి ప్రయత్నము మందుకు విఫలమైనది.

నెహ్రూ:-1942 ఏప్రిలులోనే జపానువారి సేనలు ఇండియాలో ప్రవేశించేలాగు కనపడ్డది. వారితో పోరాడుట కొరకు వెంటనే ఇండియాలో జాతీయప్రభుత్వ మేర్పడవలెనని భా. కాం. కార్యసంఘం వారు నిశ్చయించారు. అందు నిమిత్తము వారు చాలా ఆశయాలనుకూడా వదులుకున్నారు. అయినప్పటికీ కార్యసంఘము వారి సూచనలకు బ్రిటను దొరతనమువారంగీకరించలేదు. అందువల్ల దేశీయులు దొరతనమువారితో కలసి యే పనినికూడా చేయడానికి వీల్లేదన్న గట్టినమ్మకము యిప్పుడు దేశీయులలో మిక్కిలి అధికమైనది. ప్రజల మీద దొరతనమునకు దొరతనము మీద ప్రజలకు విశ్వాసము పూర్తిగా పోలిపోయింది. వారికీ మాకు అభిప్రాయములలోను పనిచేయుటలోను కూడా విభేదములు చాలా అధికమయినాయి.

క్రిప్సుగారి మరతులకు కాంగ్రెసువారంగీకరించక పోవడమే చాలా మంచిదయినదని యిప్పుడు దేశీయులలో మిక్కిలి మెచ్చుమంది అభిప్రాయపడుతున్నారు. నావంటి అతివాదులుమాత్రమే కాకుండా విఖ్యాతులైన మితవాద నాయకులు కూడా యీలాగే అభిప్రాయపడుతున్నారు.

జపానువారితో సంధిచేసుకొనుట

ప్రశ్న— జపానువారితో బ్రిటిషువారు సంధి చేసుకోవడమే వుత్తమమైన పద్ధతి అని కాంగ్రెసు నాయకులు క్రిప్సుగారితో చెప్పారు. అందువల్లనే క్రిప్సుగారి ప్రయత్నము విఫలమయిందని ఢిల్లీలో చాలామంది చెబుతున్నారు, ఇది నిజమేనా?

నెహ్రూ:—జపానువారితో సంధి చేసుకొనవలెనని కాంగ్రెసువారు కోరకపోవుట కంటె విపరీతమైనకల్పనమరేదీకూడా వుండదు.

రాయబారాలు విఫలమగుట అహింస కారణం కాదు

నా ప్రయత్నము విఫలమగుటకు అహింసాసిద్ధాంతమే ముఖ్యకారణము అని క్రిప్సుగారే చెప్పారుకాని ఇదికూడా నిజముకాదు. అహింసనిమిత్తము రాయబారాలు విఫలము కాలేదు.

"ఇండియాలో జాతీయ ప్రభుత్వము ఏర్పడినగానే వారు దేశమంతటా పౌరసైనికదళముల నేర్పరచవలెను. కోట్ల కొలది ప్రజలను వీరిలోకి చేర్చవలెను." అని నేను క్రిప్సుగారితో చెప్పాను. సాయుధములైన భారతసైన్యముల సహాయముతో మిత్రమండలివారు జపానువారిని పోడించగలరు అని క్రిప్సుగారు చెప్పారు.

అమెరికావారివట్ల భారతీయులకు ద్వేషము లేదు

ప్రశ్న— ఇండియాలో ఘన్న అమెరికా సేనలు బ్రిటిషువారికి సహాయము చేస్తున్నాయన్న కారణమువల్ల అమెరికా సేనలమీద కూడా భారతీయులకు ద్వేషము కలిగిందన్నవార్త నిజమేనా?

నెహ్రూ:-ఇది యెంతమాత్రము నిజము కాదు. అమెరికా సేనలమీదను అమెరికా దేశీయులమీదను భారతీయులకు ద్వేషమంతమాత్రమూ లేదు. ఇండియాకు స్వాతంత్ర్యము నియ్యవలెను.

నాట్యకళానుబంధం

సెసిల్ బి. డిమిల్

ప్రఖ్యాత హాలీవుడ్ ఫిలిం నిర్మాత

హాలీవుడ్ ఫిలిం ప్రపంచములో సెసిల్ బి. డిమిల్ పేరుచెప్పనివారుండరు చెప్పాలి. 1913 లో హాలీవుడ్డులో సినిమా కాంపెనీలు స్థాపించినవాడు ఆతడే. ఫిలిం నిర్మాణము ప్రారంభించినదాని ఇప్పటివరకు దాదాపు 250 చిత్రాలు ఇతడిచేతికింద తయారైనవి. షుమారు ముప్ఫయ్యేండ్లనించి సంతతధారగా చిత్రాలను తయారుచేస్తూనేవున్నాడు. ఇతని కడపటిచిత్రం 'Reap the wild wind' అనేది.

* * *

అమెరికాలో తయారైన మొట్ట మొదటి సినిమా చిత్రంతో డిమిల్ ఫిలింజీవితం ప్రారంభమైంది. ఈ చిత్రం పేరు 'The Squaw man', దీనిని 1913 లో హాలీవుడ్ లో తయారుచేశారు. ఫిలిం ప్రపంచంలో నేడు హాలీవుడ్ ఆక్రమించివుండే స్థానానికి ఆనాడే ఫిలింతో అంకురార్పణ జరిగింది. ఈఫిలిం నాటకాన్నుసరించి రాయబడ్డది. ఫిలిం చిత్రాలకు నాటకశిల్పం తెచ్చిపెట్టింది డిమిల్ గారే.

* * *

స్టేజినటులకు ఆరోజుల్లో ఫిలిం అంటే అయిష్టత వుంటూవుండేది. దాన్ని విరిచేసినవాడు బీ. డిమిల్ 'Squaw man' లో నాయక పాత్రధారి 'డస్టిన్ ఫార్మం' అనే స్టేజినటుడు. తన చిత్రంలో నటించినందుకుగాను జీతంలో కొంత భాగంకిందలెక్కపెట్టి 5000 డాలర్లు విలువగల వాటాలను యిస్తాను పుచ్చుకోమ్మని డిమిల్ అడిగితే ఫార్మం 'ఊహు, అక్కరలేదు' అన్నాడట. ఫార్మం ఆ వాటాలు పుచ్చుకొన్నట్టయితే నాలుగేండ్లయిన తరువాత అతనికి స్టాక్ ఎక్స్‌ఛేంజిలో 2,000,000 డాలర్లు వచ్చివుండేవి!

'స్క్వామ్యాన్' నిశ్శబ్ద చిత్రం. అది తయారవటానికి 25,450 డాలర్లు ఖర్చుఐనవి. దానికివచ్చిన ఆదాయం 255000 డాలర్లు.

* * *

పూర్వం ఫిలిం పరిశ్రమకు బ్యాంకులు అప్పు పెట్టేవికావు. ఈపరిశ్రమకు బ్యాంకుల చేత అప్పులు యిప్పించినవాడు డిమిల్ గారే. లాస్ ఏంజిలిస్ కమ్మర్షియల్ నేషనల్ బ్యాంకుతోటి సంబంధాన్ని ఏర్పరచినవాడు గానూ, అమెరికా బ్యాంకు సినిమా వ్యాపారరుణ సంఘానికి డైరెక్టరుగానూ వుండి బ్యాంకులు ఫిలిం వ్యాపారానికి అప్పులు పెట్టేట్టు చేశాడు. ఈవిధంగా అనేకమంది ప్రాధ్యాపకులు ఈతని ధర్మమా అంటూ దివాలాతీయకుండా తోసుకురాగలిగారు.

* * *

సెసిల్ బీ. డిమిల్‌కుపూర్వం మత సంబంధమైన సినిమాచిత్రాల నెవ్వరూ తీసినవారు లేరు. 'మతచిత్రాలవల్ల డబ్బురాదు దెబ్బతింటావని' ఇతనిమిత్రులు చాలామంది ఇతణ్ణి వారించారు. ఐనప్పటికి పట్టుబట్టిడిమిల్, 'The ten Commandments' అనే చిత్రం తయారుచేశాడు. అప్పటికి ఆ చిత్రానికి వచ్చినంత ఆదాయం మరేచిత్రానికిగా రాలేదు. నాలుగేండ్ల తరవాత 1927 లో మళ్ళీ 'The king of kings' అనేచిత్రం తీశాడు. అదీ గొప్ప విజయమే.

* * *

దీనితరవాత 'సైన్ ఆఫ్ క్రాస్' అనే చిత్రం తయారుచేశాడు. ఈ మూడు చిత్రాలవల్లా నానాదేశాలలో వుండే క్రైస్తవ మతాధిపతులకూ, ఫిలింపరిశ్రమకూ అన్యోన్యత కుదిరిపోయింది. తెయాసలం చక్కచేయడం డిమిల్ గారిని గొప్పగా సన్మానించారు. 1915 లో డిమిల్ మొట్టమొదటిసారి 'శోన్ ది వుమన్' అనే చిత్రంలో చిత్రానికి రంగులు పూసి చూపెట్టాడు.

* * *

ఫిలిం ఫొటోగ్రఫీలో 'లైటింగ్ ఎఫెక్టు' పద్ధతిని మొదట ప్రవేశపెట్టిందికూడా సీ. బీ. డిమిల్లే. అంతకుపూర్వం కాలిఫోర్నియాలో పగలు సూర్యకాంతిలోనే ఫిలిములు తయారుచేసేవారు. డిమిల్ లాస్ ఏంజిలిస్ నాటకశాలనారినుంచి ఒక స్పాట్‌లైట్ అరువుపుచ్చుకొని దీపకాంతితో, వలుసనీడలతో భావప్రకటనను వృద్ధిచేయసాగాడు. దీనివల్ల ఫిలిం పరిశ్రమలో గొప్ప పరివర్తనం జరిగింది. డిమిల్ తయారుచేసిన The Warrens of virginia అనే చిత్రాన్ని గోల్డ్‌విన్ న్యూయార్కు నగరంలోని సినిమా ఎగ్జిబిటర్లకు చూపెట్టిన తరవాత డి. మిల్‌కు గోల్డ్‌విన్ ఇలా తంతి యిచ్చాడట. "చిత్రంలో సగం సగం మొహాలే కనిపిస్తూవున్నందున ఎగ్జిబిటర్లు సగం డబ్బులే ఫీలిం కొంటామంటున్నారు."

అందుకు సెసిల్ బీ. డి మిల్ తిరిగి ఇలా తంతియిచ్చాడు: "న్యూయార్కు ఎగ్జిబిటర్ల మీద ఒకప్రక్కనుండి ఇంకోప్రక్కకు తిరగటానికి వీలయ్యేవుపాయం కనిపెట్టింది సెసిల్ బీ. డిమిల్ గారే.

* * *

సెసిల్ బీ డిమిల్ క్షణాని కోలావుంటాడు. ఒక్కప్పుడు రుద్రుడిలా లేచి పడుతుంటాడు. మరొక్కప్పుడు దయతో వూగిపోతూవుంటాడు.

ఇంకొప్పుడు పొగుకంటి స్వరయంతో పంట పడిపెట్టుకుని వుంటాడు. వేరొక్కప్పుడు మాటలు గుచ్చుకొనేట్టు చెప్పి తొందరపడుతాడు. కాని, ఎల్లప్పుడూ దయాదాక్షిణ్యంతో హృదయం నింపుకొని వుంటాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం నిడదవోలు శాఖ్యులను వి. గోపాలస్వామి గారు ఆధ్యక్షత్వం ఖులీచేసినందున వేరొకరిని నియమించి శాఖ్యులుగ ఎన్నుకొనుటకు జనరల్ సమావేశము జూలై 31 తేదీలోగా సంభవించును.

ROXY రాయల్

ప్రతిదినము సాయంత్రం
మధ్యాహ్నం గం 3-15, సా. 6-15, రాత్రి 9-30 లకు

ROBERT PRESTON - - -
- - - NANCY KELLY
"PARACHUTE BATTALION"

అనే కొత్త చిత్రము చూడుడు
అమెరికా పారాచూట్ సైనికులు పడుతూ పోరాడు చిత్రము.

న్యూ గ్లోబ్ NEW GLOBE

జూలై 18-వ తేదీ శనివారం నుండి
జూలై 19-వ తేదీ ఆదివారం నాడు
ఉదయం 10 గంటలకు ప్రదర్శనము
మధ్యాహ్నం గం 3-15, 6-15 సా. రాత్రి 9-30 లకు

BUD ABBOT -
- LOU COSTELLO
"HOLD THAT GHOST"

కడుపుబ్బ నవ్వు పుట్టించు కొత్తచిత్రము.
కొత్త యుద్ధవార్తలు కూడా చూపబడును.

2 వ వారము

మదరాసు క్రౌన్ టాకీసులో

జీవన్ముక్తి

జెమినీవారి మొదటి తెలుగు చిత్రము

నిత్యము 3 ప్రదర్శనాలు

"MADRAS MUST NOT BURN"

"మద్రాసు దహనము కాకూడదు"

అను నొక ఎ. ఆర్. పి. చిత్రము కూడ ప్రదర్శింపబడుచున్నది.

జెమినీ రిలీస్

★ స్టార్ ★ 17-7-42 శుక్రవారము నుండి

దుర్గాభోటి, హసన్ బాను, మాయాదేవి, హరీశ్ నటించిన

నేషనల్ స్టూడియోస్ వారి

విజయ్

సంగీతము! ప్రేమ! ఉద్రేకము!

రోజు 2 ఆటలు 6-15, 9-30. శని, ఆదివారములు మ్యాటినీలు 3-15 గంటలకు

ది సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్, మద్రాసు.

స్వల్ప వెట్టుబడిదారులకు పాలసీలు

స్వల్ప ఆదాయలు లాభములతోకూడిన మా ఎండోమెంటు పాలసీలపై సురక్షితముగా పెట్టుబడి కొనవచ్చును. ఏలనన అవి లాభముసంపాదించుటయే కాక వృద్ధాప్యము ఆవరించినపుడుగాని లేక ఆశ్రితులకుగాని మంచి మొత్తమును చేకూర్చును.

వి. వెంకటాచలం, యం. ఏ., బి. యల్.,
సెక్రటరి.

వర్షకాలపు శీతల

వాయువులనుంచి కాపాడుకొనుడు.

వర్షకాలములో మీ గుండెలు తడిగాను, చెమ్మగాను వుండుటచే మీ ఊపిరితిత్తులు, గుండెలలో బాధకల్గించును. అందుచేత క్రిమిసంహారకమైన పెప్సు బిళ్లలను ప్రతిదినము సేవించుచు వర్షకాలపు శీతలవాయువుల నుండి తట్టుకొనుడు.

పెప్సు మీ నోటిలో కరిగి అమూల్యమైన ఔషధ సారమును పుట్టించును. అది మీ శ్వాసతో కలసి ఊపిరితిత్తులలో ప్రవేశించును. పెప్సు ఈ విధముగా, మీకు, వర్షకాలపు కష్టములు తట్టుకొనగల్గునట్లు బలపర్చును.

గొంతును బాగు చేయును. విషక్రిములను రూపుమాపును మంగుల వస్తకులందగు పెప్సు 1 ఔ॥ బా॥ అమ్మబడుగ.

ఏజంట్లు:—మెసర్సు దాదా & కో., సి. టి. మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సు సేవింపుడు.

PEPS

విషనివారకమగు ఆఘ్రాణ గుళికలు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 17:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డింగులు(	
క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	46-0-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు	
గలది 1-కి) పెల చెక్కురకం	95-0-0 96-0-0
ఎక్సెల్లర్	99-0-0 100-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల	
డబ్బా 1-కి	12-5-9
ఆముదము (బిల్ డిలివరి) ఎక్సుసెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	
1-వ రకం	135-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.	
నెల్లికుప్పం	32-2-9
"మాండియా"	36-12-9
"కాన్‌పూరు"	స్టాకులేదు
"మోతిపూరు"	37-9-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 17:— 12-30 గం.

నవరను 1-కి (టోకుధర)	38-13-0
నవరను 1-కి (చిల్లరధర)	38-14-0
మింటుబార్ గోల్డు తులా 1-కి(రెడి)	51-8-0
,, ,, (వాయి)	51-10-0
గోల్డుమోసా తులము 1-కి	51-2-0
సీమవెండి తులము 100-కి (రెడి)	85-6-0
వెండి ,, (వాయి)	83-14-0
వెండి తులం 1-కి	0-14-0

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, జూలై 17:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై
64/2 నిప్పాన్ చలవరకం	19-0-0
64/2 కనుగ చలవరకం	20-0-0
84/2 నిప్పాన్ చలవరకం	—

జపాను రెయాన్ నూలు (సింగిలు)

(10 పౌనుల కట్ట)	150 (ఏ)
పూజ 38-0-0 (150 నెం. 1)	జోతి 38-0-0
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	46-0-0
2/120 సెమలి	స్టాకులేదు
2/120 స్టార్ ఎలిఫెంటు	,,

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

మధురమిల్లు నూలు 20 నెం. (10	
పౌనులకట్ట) బూడిదెరంగు	9-14-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	7-11-0
60 నెం (5పౌనులు) బూడిదెరంగు	11-14-0
80 నెం (5 పౌనులు)	15-0-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	9-14-0
40 నెం రంగబిలాస్ (10 పౌ)	15-3-6
40 నెం కామధేను (10 పౌను)	15-4-0
60 నెం పయనీరు (5 పౌ)	11-14-0
60 నెం (5 పౌ)	11-8-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	16-0-0
80 నెం.	15-0-0
100 నెం. పయనీరు ,,	22-0-0
,, ఇతర రకాలు ,,	21-0-0
28 నెం (10 పౌ)	12-11-0
30 నెం ,,	12-13-0
32 నెం ,,	12-15-0

బొంబాయి వత్తిధరలు

బొంబాయి, జూలై 16:—

బొంబాయి వత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	212-8-0
ఉమ్రా	(జూలై)	197-0-0
బెంగాల్	(జూలై)	177-0-0
బ్రోచ్ అత్యధికధర	జూలై-ఆగస్టు	219-0-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	212-0-0
కొత్తరంగ్రాట్టు	(జనవరి)	359-12-0
,,	(మార్చి)	354-0-0
,, అత్యధికధర	(జనవరి)	361-8-0
,, అత్యల్పధర	(జనవరి)	356-8-0

మూడిధర నిలుకడతో ప్రారంభమై జేరం పానుటవల్ల కొంత అభివృద్ధి గాంచెను. తరువాతి లాభనిర్గమనాంతరమే మందకొడిగాయెను. మరొకమారు ధర పెరిగి సంతోషించి నిలుకడతో ముగిసెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూలై 16:—

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 9-2-3
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 64-6-0

(అ. ప్రె.)

మోటారు పరిశ్రమ

—(॥)—

ప్రభుత్వవైఖరి సమర్థనకు ఆశ్చర్యము

సర్ రామస్వామి ముదల్యారుగారికి సర్ విశ్వేశ్వరయ్యగారి సమాధానం

బొంబాయి, జూలై 16.—

కేంద్రమధ్య మద్రాసు విద్యార్థుల సభలో భారత ప్రభుత్వ వాణిజ్యాంగ సభ్యుడు సర్ రామస్వామి ముదల్యారుగారు ప్రసంగించుచు మోటారు పరిశ్రమనుగురించి భారతప్రభుత్వ వైఖరిని సమర్థించుచు జీనివ ప్రకటనకు, యీ పరిశ్రమాభివృద్ధికి మొదటినుంచియు పనిచేయుచున్న సర్ యం. విశ్వేశ్వరయ్యగారు యీ క్రింది విధముగా ప్రత్యుత్తర మిచ్చుచున్నారు:—

పారిశ్రామికుల ప్రయత్నాలు

"భారత వాణిజ్యాంగసభ్యుడు యీ దేశములో మోటారుకార్ల నిర్మాణము సరిగా ప్రభుత్వమునకు తెలియజేసిన అంశములను తప్పు చెప్పిరి. 1941 జనవరి 7 న యీ పరిశ్రమ నభివృద్ధి జేయగోరిన వారు భారతప్రభుత్వమునకు వ్రాయుచు ఫ్యాక్టరీభవనముల నిర్మాణము జరుగుకాలములో మొదటిరోజు నెలల పాటు "అసెంబ్లీ ప్లాంటు"మాత్రము కావలెననియు, తరువాత మూడేండ్లలో మోటారుయంత్రములలో నూటికి 60 వంతులు దేశమునందే తయారగునని యూ తెలియజేసిరి. అంతేగాక క్రిజ్లరు కార్పొరేషనువారు సంవత్సరాలు గడిచినకొలదీ యేటికేటికి యేయేభాగాలు తయారుజేయగలరో మరొకలేఖలో తెలియజేసిరి. అటువంటప్పుడు యేమేమి తయారుజేస్తారో అస్పష్టంగా వుండనటంలో అర్థంలేదు.

అంతేగాకుండా నేను 1941 ఆగస్టు 27 తేదీన భారతప్రభుత్వానికొక వుత్తరం వ్రాస్తూ యీ దేశానికి మోటారుభాగాలన్నీ తెప్పించి వాటిని సమకూర్చుటానికి ప్రభుత్వం వారికి కిషంలేకపోతే యినుప ఫ్యాక్టరీ నిర్మాణంతో ఆపని మానేసెదమని తెలియజేసితిని. 1939 మే 31 వాడే యీ పారిశ్రామికులు యీదేశంలో పూర్తిగా మోటారుపరిశ్రమ యంత్రాగారమునే స్థాపింపగోరినట్లు తెలియజేసిరి. అసెంబ్లీ ప్లాంటుమాట యెత్తనేలేదు.

ఈ పారిశ్రామికు లెవరు నుబుణమడగలేదు. బొంబాయి ప్రభుత్వం వారు 1½ కోట్లు మూలధనం వాటాలమీద పదేండ్లపాటు 100 కి 3, 3½ చొప్పున వడ్డీకి హామీయిచ్చునట్లు తెలియజేసెను. బొంబాయి ప్రభుత్వంవారు యీ పరిశ్రమకు సహాయంచేయ పట్టుదలతో నుండిరి. భారతప్రభుత్వం సహాయం చేయ సిద్ధంగా వుంటే శాశ్వతమును చేసెదమనిరి. భారతప్రభుత్వం యీ పరిశ్రమను యుద్ధపరిశ్రమగా భావించినట్లైతే బొంబాయిప్రభుత్వం యిస్తామన్న వడ్డీయిచ్చేవారే.

ఈ పరిశ్రమయందు పాల్గొనువారు ఒక ప్రాస్పెక్టసును ప్రచురించి ప్రజలు ఆ ఒప్పందపత్రం మంచిదేనని తెలుసుకొనునట్లు చేయవలెనని భారత ప్రభుత్వం వారెన్నడును సూచించియుండలేదు. ఆ అగ్రిమెంటు చిత్తు ప్రాస్పెక్టసు అందరు రైటర్లు మాచి ప్రజలనుంచి రాగోరు 60 లక్షలు యిస్తామనిరి. భారత సంస్థానాలు 45 లక్షలు పారిశ్రామికులు 30 లక్షలు యిచ్చుటకు సిద్ధముగనుండిరి.

ఈపారిశ్రామికులు భారతదేశంలో తయారయ్యే మోటారుబండ్లను ప్రభుత్వ శాఖలకు సైన్యానికి కొంటామని ప్రభుత్వంవారిని ఒప్పందంగోరిరి. దానిమీద భారతప్రభుత్వంవారు ముందుగా ఫలానా కోట కొంటామని ఒప్పందంగామని సామాన్యంగా తెలియజేసిరి. తరువాత మిలిటరీశాఖవారు క్రొత్తరకం ట్రక్కులను కార్లను కొనటానికి యిష్టపడనందున కొంటామని ఒప్పందం చేయజాలమని తెలియజేసిరి.

కలకత్తాలో సుప్రసిద్ధమైన ఫరం నడుపుచున్నవారు ఒకరు వారు 1942 జూను 25 న వ్రాస్తూ యీ పరిశ్రమను వెంటనే ప్రారంభించ సిద్ధంగా ఉన్నట్లు, ప్రభుత్వ సహాయం యేమి కోరక అక్కరలేదని నన్ను, అయితే మారకం విషయంలోను, కొనగోలు విషయంలోను ప్రాధాన్యం యివ్వటంలోను, శాస్త్రజ్ఞుల విషయంలోను తోడ్పడవలెనని కోరిరి. కలకత్తా ఫరంకోరిక నెందుకు తిరస్కరించిరో ప్రజలు తెలుసుకొనగోరుచున్నారు.

ప్రభుత్వ ప్రాతికూల్యం

సత్యమేమిటంటే ప్రభుత్వంవారికీ పరిశ్రమను ప్రోత్సహించటం యిష్టంలేదు. ఇష్టముంటే ఈ విధంగా ఎప్పటికప్పుడే అప్పుడు దేనికో కారణాలను అట్లా చెపుతూ ఉండరు. వాణిజ్యాంగసభ్యుడు మీము సమర్పించిన స్కీమును ఖండించిరి. తమకు యీపద్ధతి నచ్చనట్లే యిష్టమని యీపరిశ్రమకు సహాయంచేస్తామని ప్రభుత్వంవారు అనుకూలంగా ఉండేసూచనను ఒక్కదానినైనా చేయలేదు.

మదరాసు రేడియో

శనివారం, జూలై 18

కార్యక్రమ వివరాలు

(211; 41.27; 60.98 మీటర్లు)

వార్తలు

తెలుగులో వార్తలు, ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం; సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు. ఉద. 8-0 గం.మధ్యా. 1-30 గం; సాయం. 6-0 గం; రాత్రి 9-20 గం. వాణిజ్యవార్తలు. సాయం. 6-15 గం. స్థానిక వార్తలు, రాత్రి. 9-15 గం. బదులుదాడి సాయం. 6-10 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం, రాత్రి. 9-30 గం. నుండి 10-0 గం.

ప్రసంగాలు

వర్తమాన విషయాల ప్రసంగం. ఉద. 7-40 గం. పిల్లలకై కార్యక్రమం (ఇంగ్లీషు) సాయం. 4-0 గం. "ఉత్పత్తిదారుడు" తెలుగులో శ్రీ ప్రకాశరావుతో సంప్రదింపు. రాత్రి. 7-15 గం. యుద్ధమునకు ధనసహాయ్యము చేయు మార్గాలు. రాత్రి 9-0 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) సాయం. 6-35 గం. శ్రోతలనుండి లేఖలు. సాయం. 6-20 గం.

సంగీతం

శనివారం పచ్చయ్యప్ప (గాత్రం) ఉద. 8-30 గం. సాయం. 5-45 గం; రాత్రి. 7-30 గం; భవాని శ్రీకంఠయ్యరు (ఫిడేలు) మధ్యా. 1-35 గం; తారదా రాజభూషణం (గాత్రం) మధ్యా. 2-30 గం. రాత్రి. 9-30 గం. అనసూయ, సీత (భావగీతాలు)సాయం. 5-0 గం. అష్టపదులు. రాత్రి. 7-45 గం. యం. కే. త్యాగరాజభాగవతరు (గాత్రం) సాయం. 6-45 గం.

గ్రామఫోను రికార్డులు

ఉద 7-0 గం; 7-50 గం; 8-10 గం; మధ్యా 2-10 గం; సాయం. 4-30 గం;

రష్యా యుద్ధము

(1 వ పేజి తరువాయి)

చుట్టుకొనుట సృష్టము. ఫిరంగి బురుజులను (పిల్‌బాక్సులు) జర్మను లేర్పరచుకొనుచున్నారు. ఇండ్లలో బాంకులను యేర్పాటుచేసి అచ్చటినుండి వారు ఫిరంగులను కాల్చుచున్నారు. వరోనెజ్ ప్రక్కగా వెళ్లుచున్నను, చుట్టుముట్టి నగరమును పట్టుకొనుటకును నాజీలు గావించిన ప్రయత్నములన్నియు భగ్నమైనవి. నగరపరిసరములలో వరోనెజ్ నది దాటుటకు జర్మనులు ఉత్తరమున నొకప్రయత్నము, దక్షిణమున నొక ప్రయత్నము గావించిరి. కాని ఈరెండు ప్రయత్నములను రష్యావారు భగ్నము గావించిరి.

వరోనెజ్ నది డాన్ నదిలోనికి ప్రవేశించు స్థలమున గల ఒకవంతెనవద్ద యిప్పుడు ఘోరయుద్ధము జరుగుచున్నది. ఇచ్చట "మాడవ హంగేరియనుకోరు" టాంకుల తోడ్పాటుతో పోటు గావించుచున్నది. వరోనెజ్ వద్ద మూడు టిమొషెంకోస్థితి యిదివరకుకంటె నేడు బాగుగానున్నను జర్మనుల ఉపద్రవము విశేషముగా తగ్గినదని చెప్పుటకు వీలులేదు.

మిల్లరోవో అగ్నేయమున యుద్ధము

రష్యావారు మిల్లరోవో ఖాళీచేసిన తరువాత ఆపట్టణముయొక్క ఆగ్నేయమున పోరాటము జరుగుచున్నట్లు రష్యా అధికారులు ప్రకటించిరి. వారముక్రిందట రాసోష్ నష్టమయ్యెను. 5 రోజులక్రిందట లిసిశ్చాంస్క్ నష్టమయ్యెను. అప్పటినుండియు ఈ రెండు పట్టణములలో నుండినసోవియటు సైన్యములు ఆగ్నేయముగా నెట్టివేయబడుచున్నారు.

ఆధిక్యత సోవియటువారి చేతులలోనేయున్నది

మాస్కో, జూలై 17:—

గురువారము అర్ధరాత్రిసమయమున సోవియటు అధికారు లీక్రిందిప్రకటన గావించిరి.

జూలై 16 తేదీ మనసైనికులు వరోనెజ్ ప్రాంతమున శత్రువుతో పోరాడిరి. ఇతర ప్రదేశములలో యెక్కువమార్పులు లేవు.

అర్ధరాత్రి అనుబంధ ప్రకటన ఇట్లున్నది:- యుద్ధరంగమునందలి కొన్నిప్రదేశములలో యుద్ధప్రారంభశక్తి రష్యావారికి సంక్రమించినది. జర్మనులు ఆత్మరక్షణము గావించుకొనుచున్నారు.

మిల్లరోవో ఆగ్నేయముగా మనసైనికులు పోరాటము గావించుచు క్రొత్తరక్షణశ్రేణులను పన్నుచున్నారు. అధిక సంఖ్యాకులగు జర్మనులతో నిరంతరముగా జరుగుచున్న యుద్ధమునందు మనసైనికులు శత్రువుకు అపారమగు నష్టము కలిగించుచున్నారు.

శత్రువాణానావ ముంపు

లండన్, జూలై 16:—

మాస్కో రేడియో ఈ క్రిందివిధముగా తెలిపెను:—

రష్యావారు ఉత్తర సాగరతీరమునకు పైన వెళ్లిన విమానములు, బాంబులు వేసి, 8 వేల టన్నుల శత్రువాణానావ నొకదానిని నేడు ముంచివేసిరి. ఒక జర్మను సస్లయినావల ముఠామీద రష్యావిమానములు బాంబులు వేసి, 5 వేల టన్నుల సస్లయినావ నొకదానిని ముంచివేసిరి. మరియు, ఈ ముఠాకు కాపలాగా వెళ్లుచున్న ఒకనావకు నష్టము కలిగించిరి.

జర్మనుల నష్టములు; సోవియటు నష్టములు

మాస్కో, జూలై 16:—

సోవియటు అధికారు లీక్రిందిప్రకటన గావించిరి:—

మే 15 తేదినుండి జూలై 15 తేదీవరకు మరణించినట్టి లేదా గాయపడినట్టి, లేదా ఖైదీలైన జర్మనులసంఖ్య 9 లక్షలు. జర్మనులకు 2 వేల ఫిరంగులు, 2900 టాంకులు, అగ్రమపక్షము 3 వేల విమానములు నష్టమయ్యెను. ఈ రెండుమాసములలో సోవియటు సైన్యములో మరణించిన, గాయపడిన లేదా ఖైదీలైన వారి సంఖ్య 3 లక్షల 99 వేలు. మనకు 1995 ఫిరంగులు, 1354 విమానములు నష్టమయ్యెను.

ఈనష్టములను పునస్కరించుకొని మాస్కో రేడియో ఈ క్రిందిప్రకటన గావించెను:—

1941 సం॥లో యుద్ధపట్టు జరిగెనో, ఇప్పుడు యుద్ధమెట్లు జరుగుచున్నదో ఈసంఖ్యలవలన స్పష్టముకాగలదు. రష్యాసైన్యముయొక్క పట్టుగట్టిములు, ప్రశిక్షణబలశక్తి వృద్ధియగుటచేత, జర్మనులు యిబ్బందిపడి తొందరగా తమ ఏనలను పశ్చిమపు నీలుకపోయెను. అనేకగా, పోరాటములో జర్మనులు విపరీతముగా నష్టపడినవారైరి.

స్థానికసంస్థలపాఠశాలలు

ఉపాధ్యాయుల నియమించు నిబంధనలు

మదరాసు, జూలై 16:—

లోకలుబోర్డులు మునిసిపాలిటీలయందు హైస్కూళ్లలో హెడుమాస్టరులు హెడు మిస్ట్రెసులను నియమించుటనుగూర్చి క్రొత్త నిబంధనలు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

బాలుర పాఠశాలలవిషయంలో జిల్లా విద్యాశాఖాధికారియు, బాలికల విద్యాలయములకు ఇనస్పెక్ట్రెసు ఆఫ్‌స్కూల్సు సూచించు ముగ్గురికి తక్కువకాని నలుగురి యెక్క వరుసలోనివారినే, హైస్కూలులు హెడుమాస్టరులుగ, స్థానికసంస్థల అధికారులు నియమించవలెనని సదరు నియమములందు గలదు.

స్థానికసంస్థల పాఠశాలలందు ఉద్యోగంలోనున్న అభ్యర్థులు అర్హులు తెగినంతమంది లేనపుడు బోర్డు లేక మునిసిపలు అధ్యక్షులు అడ్వర్టైజుచేసి, బయటవారిని ఆహ్వానించవచ్చును. అభ్యర్థులను జిల్లా విద్యాశాఖాధికారి గాని ఇనస్పెక్ట్రెసుగాని స్వయంగా మాటి ఎంచినవారిని జాబితాలో చేర్చవలెను.

ఉరిశిక్ష ఖాయం

[న్యాయమూర్తులు మాకెట్టు, హావెలుగార్ల యెదుట]

చెన్నపట్నం, జూలై 16:—

గుంటూరుజిల్లా భీమవరంగ్రామకాపురస్థులు నాగమ్మను చంపి ఆమె ఒంటిమీది వస్తువులు తీసికొన్నట్లు ఆగ్రామకాపురస్థులు మైలా మోషె, నక్కా మోషెలమీద పోలీసువారు కూని సెక్షనుక్రింద కేసు తెచ్చిరి.

గుంటూరుజిల్లా జడ్జిగారు సెషన్సులో ముద్దాయిలు నేరస్థులని యిద్దరికిని ఉరిశిక్ష విధించిరి.

వస్తువులకొరకు నాగమ్మను చంపినట్లును తరువాత వస్తువులు ముద్దాయిలద్వారా దొరికి వందువలనను ముద్దాయిలు గ్రామములో మునసబు మొదలగు పెద్దమనుష్యుల యెదుట కూనిచేసినట్లు ఒప్పుకొని తరువాత మేజస్ట్రేటు వారిదెదుటకూడ అట్టి ఒప్పుదలవాంగ్మూలము యిచ్చినందువలనను వీరు నేరము చేసినట్లు స్థిరపడినది అని యెంచి న్యాయమూర్తులు ఉరిశిక్ష తీర్పును ఖాయముచేసిరి.

శ్రీ బారిస్టరు యస్. వేపాగారు ముద్దాయిల పక్షమున యతిరాజు పట్టికు ప్రాసిక్యూటరుగారు ప్రభుత్వపక్షమునను పనిచేసిరి.

ఉద్యోగుల మార్పులు

వి. ఎస్. రామస్వామిశాస్త్రిగారు సెలవునుండి రాగానే తిరిగి స్పెషలు ప్రెసుఅధ్యక్షుడుగా నియమింపబడిరి. వి. ఎచ్చుని మీనన్‌గారు అసిస్టెంటు కార్యదర్శిగ వెళ్లెదరు.

వి. ఎన్. ఏకాంబరరావుగారు సెలవునుండి రాగానే మదరాసు చెంగల్పట్టుజిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

డి. సుబ్బారాయుగారు, ప్రెసిడెన్సీకాలేజి అడిషనలు ప్రిన్సిపలు 6 నెలలు సెలవొసంగబడిరి.

శ్రీ॥ శే॥ గైనేడి మాకుందరావు నాయుడుగారు శ్రీకాకుళం. వీరు 86 పం॥ములు జీవించితే 8-7-42 దీ దివంగతులైరి. వీరు సంస్కృత, హిందీ, ఆంగ్ల భాషలలోనిధి.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయునగు మా "అమెరికన్ న్యూగోల్డు" వ కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండనందు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిహారములు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

NEW GOLD SUPPLY COMPANY,
(A. Pt. M.) P. B. No. 232, LAHORE. 1 (2-94)

మూడవ డిఫెన్సు ఋణము

1951-1954

3%

జూలై 8 తేదీనుంచి దారకును

ఋణము సరికిసరిగా జారీ చేయబడును. అర్థ సంవత్సరమునకు పూర్తిగా చేరవలసిన వడ్డీని 1942-వ సంవత్సరం సెప్టెంబరు 15-వ తేదికి చెల్లించబడును. సుమారుగా ఆ సమయమువరకు చేరిన వడ్డీని పొందుటకై జూలై 8-వ తేది 11-వ తేది వరకు రూపా. 100-10-8 ధరయైయుండును. అటు పిమ్మట వారమునకు 8 దంబిడీల చొప్పున మరల తెలియపరచువరకు వెల అధికమగుచుండును.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మదరాసులందుగల రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులయందును ఇతరస్థలములయందును ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలయందును గవర్నమెంటు ఖజానాలయందును ధరఖాస్తు ఫారములు లభించును.

అగ్ని బారినుండి మీ గృహములను కాపాడుకొనుడు



మీ బావులకు కిర్లాస్కర్ పంపులను అమర్చుకొని యీరోజులలో కలుగుబోవు అపాయముల నరికట్టుటకు సిద్ధపడవలసిన సమయ మాసన్నమైనది.

Kirloskar

హ్యాండ్ & పవర్ పంపులు.

ప్రతి అవసరమునకు కావలసిన నీటి సరఫరాదిట్టపరచుకొనుడు.

KIRLOSKAR BROTHERS, LTD.....KIRLOSKARVADI.

ప్లాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డి అండ్ కంపెనీ, తాడిపత్రి. మెస్సర్సు సంగన్న చెట్టి అండ్ బ్రదర్సు, హోస్పేట.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.